www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 22 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 15,బుధవారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 22 | Rangareddy | Editor : Yela Purushotham | 15,Wednesday,April,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

### బహుజన స్టూడెంట్స్ సంఘం
### తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో

## హస్తినపురంలో అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా వేడుకలు



హయత్‌నగర్, ఏప్రిల్ 14 (నగర నిజం) : హైదరాబాద్ హస్తినపురంలో బహుజన స్టూడెంట్స్ సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వెంపటి సైదులు మాట్లాడుతూ అంబేద్కర్ ఒక వర్గానికి మాత్రమే చెందిన నాయకుడు కాదని, సమాజంలోని ప్రతి వర్గానికి మార్గదర్శకుడని అన్నారు. కొంతమంది కావాలనే ఆయనను ఒక వర్గానికి మాత్రమే పరిమితం చేయాలనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. భారతదేశం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఎదగడానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రధాన కారణమని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం ఆయన గొప్పతనమని పేర్కొన్నారు.నేటి యువత అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని విద్యను ప్రధానంగా భావించాలని, పేదరికాన్ని అడ్డంకిగా భావించకూడదని సూచించారు. విదేశాల్లో స్థిరపడే అవకాశాలు ఉన్నప్పటికీ దేశంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.డ్రగ్స్, మత్తు పదార్థాలు వంటి వ్యసనాలకు దూరంగా ఉండి అంబేద్కర్ చూపించిన మార్గంలో ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ తెలంగాణ అధ్యక్షులు వడ్డేపల్లి శ్రీనివాస్, డెమోక్రాటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నోముల శేషు యాదవ్, కార్పొరేట్ విద్య నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు, టీఎస్ జేఏసీ, కెటీఆర్ జేఏసీ చైర్మన్ సాయి కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ





బి.యన్.రెడ్డి, ఏప్రిల్ 14 (నగర నిజం) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బి.యన్.రెడ్డి డివిజన్ పరిధిలోని సాయబ్ నగర్ విలేజ్ సర్కిల్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి గద్దె విజయ్ నేత పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సాయబ్ నగర్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పరంధ జగ్ మోహన్, ఉపాధ్యక్షుడు ఎంజాల్ బిక్షపతి, గౌరవ అధ్యక్షుడు గంగం శివశంకర్, గంగం రాజు, ప్రధాన కార్యదర్శి కొంగరి అంజన్, కార్యదర్శులు చింతల మధు తదితరులు పాల్గొన్నారు.అసోసియేషన్ సభ్యులు గద్దె విజయ్ నేతను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, రామస్వామి, ఉపేందర్, వెంకట్, కిరణ్, మల్లేష్ తదితర నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అంబేద్కర్ జయంతి
## విద్యతో సమాజ మార్పు సాధ్యం: వి. జగదీశ్వర్ గౌడ్





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14 (నగర నిజం ప్రతినిధి):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పలు డివిజన్లలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఒక గొప్ప సందేశం ఇస్తుందని పేర్కొన్నారు. అణచివేతలు, అవమానాలు ఎంత ఎదురైనా దృఢమైన సంకల్పం ఉంటే విజయాన్ని సాధించవచ్చని అంబేద్కర్ తన జీవితంతో నిరూపించారని తెలిపారు. సమాజంలో మార్పు తీసుకురావడానికి విద్యే ప్రధాన ఆయుధమని ఆయన ఎంతో ముందుగానే గుర్తించారని, అదే మార్గాన్ని యువత అనుసరించాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గం నేటి సమాజానికి మరింత అవసరమని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, యువజన సంఘాలు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రతి ప్రాంతంలో అంబేద్కర్ జయంతిని ఉత్సాహంగా జరుపుకుంటూ ఆయన ఆలోచనలను ప్రజల్లో విస్తరింపజేశారు.మొత్తంగా ఈ వేడుకలు సమాజంలో సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం విలువలను మరింత బలపరిచే దిశగా సాగాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# నగరనిజం
# జిల్లా అనుబంధం

## సీఐఎస్ఎఫ్ అవతారం ఎత్తి.... అమ్మాయిలకు వల వేస్తూ...

**శంషాబాద్ విమానాశ్రయంలో అడ్డంగా దొరికిపోయిన నకిలీ సీఐఎస్ఎఫ్ శ్రీకాకుళం బాలకృష్ణ**
**సీఐఎస్ఎఫ్ దుస్తులతో ఫోటోలు దిగుతూ మ్యాట్రిమోనీ, ఫేస్ బుక్ ద్వారా అమ్మాయిలకు వల**
**50 మందికి పైగా అమ్మాయిలను మోసగించినట్లు అనుమానాలు...?**
**శంషాబాద్ విమానాశ్రయంలో నిందితుడి ఆట కట్టించిన భద్రతా సిబ్బంది**
**నిందితుడు శ్రీకాకుళం కు చెందిన బీటెక్ విద్యార్థి బాలకృష్ణగా గుర్తించిన ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్ పోలీసులు**








రాజేంద్రనగర్, ఏప్రిల్ 14(నగరనిజం ప్రతినిధి):చదివింది ఇంజనీరింగ్... భార్యా, పిల్లలు ఉన్నారు.... అయినా తనకు పెళ్లి కాలేదు అంటూ సీఐఎస్ఎఫ్ దుస్తులు వేసుకొని ఫోటోలు దిగుతూ సామాజిక మాధ్యమాల ద్వారా అమ్మాయిలను బురిడీ కొట్టిస్తున్న ఓ నకిలీ సీఐఎస్ఎఫ్ కేటుగాడి ఆట కట్టించారు శంషాబాద్ విమానాశ్రయం సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది. నిందితుడిని అదుపులోకి తీసుకొని ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్ పోలీసులకు అప్పగించడంతో మనోడి అసలు రూపం బయటపడింది. కలకలం రేపిన ఈ ఘటన శంషాబాద్ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం నకిలీ సీఐఎస్ఎఫ్ ఉద్యోగి అరెస్టు వ్యవహారానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన నిందితుడు బాలకృష్ణ కు ఇప్పటికే పెళ్లయి ఓ కూతురు ఉంది. మరోవైపు బాలకృష్ణ ఇష్టపడ్డ ఓ యువతకి ఇప్పటికే వివాహం కాగా.... ఏవో కారణాలతో ఆమె భర్తతో విడాకులు తీసుకుంది. ఇదిలా ఉండగా విడాకులు తీసుకున్న ప్రియురాలికి ఆమె కుటుంబ సభ్యులు సంబంధాలు వెతుకుతుండడంతో బాలకృష్ణ మదిలో సరికొత్త ఆలోచన మెదిలింది. ప్రభుత్వ ఉద్యోగం ఉన్నవారికే అమ్మాయిని ఇచ్చి వివాహం చేసేందుకు ఆ యువతీ తల్లిదండ్రులు నిర్ణయించుకున్నట్లు తెలుసుకున్న బాలకృష్ణ..... నకిలీ సీఐఎస్ఎఫ్ అవతారం ఎత్తాడు. ఈ మేరకు శ్రీకాకుళం నుండి హైదరాబాద్ చేరుకున్న బాలకృష్ణ.... సోమవారం నాడు సీఐఎస్ఎఫ్ యూనిఫామ్ వేసుకొని శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నాడు. ఈ మేరకు శంషాబాద్ విమానాశ్రయంలో సెల్ఫీలు, ఫోటోలు దిగి వాట్సాప్ ద్వారా వాటిని అమ్మాయితోపాటు ఆమె కుటుంబ సభ్యులకు చేరవేశాడు. తాను సీఐఎస్ఎఫ్ లో ఉద్యోగం చేస్తున్నానని, ప్రస్తుతం ట్రైనింగ్ లో ఉన్నట్లు గా నటిస్తూ ఫోటోలను షేర్ చేశాడు. అయితే సీఐఎస్ఎఫ్ యూనిఫామ్ వేసుకొని ఫోటోలు దిగుతుండడంతో విమానాశ్రయంలో విధి నిర్వహణలో ఉన్న సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బందికి అనుమానం కలిగింది. నిందితుడిని అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించడంతో అసలు బాగోతం బట్టబయలు అయింది. దీంతో బాలకృష్ణను అదుపులోకి తీసుకొని తదుపరి విచారణ నిమిత్తం శంషాబాద్ విమానాశ్రయం ఔట్ పోస్ట్ పోలీసులకు అప్పగించారు. దీంతో బాలకృష్ణను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారించడంతో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. బాలకృష్ణ ప్రేమించిన యువతి తో పాటు పదుల సంఖ్యలో అమ్మాయిలను ఈ విధంగా బురిడీ కొట్టించినట్లు తేలింది. సీఐఎస్ఎఫ్ యూనిఫామ్ వేసుకొని ఫోటోలు దిగడం... వాటిని మ్యాట్రిమోనీ, ఫేస్ బుక్, ట్విట్టర్ ఇలా సామాజిక మాధ్యమాల ద్వారా షేర్ చేస్తూ అమ్మాయిలను బురిడీ కొట్టించడం అలవాటుగా మార్చుకున్నాడు బాలకృష్ణ. ఈ నేపథ్యంలో నిందితుడిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ప్రకటించారు.



నగరనిజం
www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక
15 బుధవారం,ఏప్రిల్,2026

# దేశానికి మార్గదర్శి అంబేద్కర్ సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్

**పెద్ద షాపూర్ గ్రామపంచాయతీ వద్ద ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు**

**అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పించిన సర్పంచ్ ఉప సర్పంచ్ తో పాటు పంచాయతీ వార్డు సభ్యులు, స్థానిక నేతలు**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 14(నగరనిజం ప్రతినిధి):బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి ఒక మార్గదర్శి అని పెద్ద షాపూర్ సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని రచించడం ద్వారా దేశానికి దారి చూపిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని సర్పంచ్ కొనియాడారు. మంగళవారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్, ఉపసర్పంచ్ నందు ముదిరాజ్ తోపాటు పంచాయతీ వార్డు సభ్యులు, స్థానిక నేతలు పూలమాలను వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులంతా బాబాసాహెబ్ అంబేద్కర్ అమర్ రహే.... సాధిస్తాం సాధిస్తాం అంబేద్కర్ ఆశయాలను సాధిస్తాం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్..... అంబేద్కర్ భారతదేశానికి దశా దిశను నిర్దేశించిన గొప్ప మహనీయుడు అని పేర్కొన్నారు. దేశంలోని పౌరులందరికీ సమాన హక్కులు దక్కేలా రాజ్యాంగాన్ని తీర్చిదిద్దిన ఘనత అంబేద్కర్ కు దక్కుతుందన్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి రాజ్యాంగ ఫలాలు దక్కుతున్నాయి అంటే అది అంబేద్కర్ కృషి పుణ్యమేనని సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్ అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సునీత సత్యనారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నందు ముదిరాజ్, పంచాయతీ సభ్యులు జిల్లా అంబికా శ్రీనివాస్,కృష్ణవేణి కిషోర్ గౌడ్, కేశంపేట్ నవీన్, కొమ్మ గళ్ళ ఆనంద్, చంద్రకాంత్, బాలకృష్ణ గౌడ్, పరమేశ్వరి పవన్, కుమార్, నిర్మల హనుమంతు, శాంత యాదయ్య, పూర్ణ కుమార్, కె.మల్లేష్ తో పాటు గ్రామ పంచాయతీ సెక్రటరీ రమేష్, కారోబార్ చక్రదర్, స్థానిక నేతలు జిల్లా జగదీష్, ఎలుగని శ్రీధర్ గౌడ్, ఎలుగని రంజిత్ గౌడ్, బొద్దం కపిల్ దేవ్, బొర్ర శేఖర్,బొద్దం శ్రీశైలం యాదవ్, మండల్ మాజీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ గౌస్ పాషా, డి.నర్సింహా, ఉమామహేశ్వర్, ఎర్ర వెంకటేష్, ఎర్ర శ్రీనివాస్, నాగం గిరి, ఢిల్లీ శివ, జిల్లా మోహన్, సాయి, బొర్ర శేఖర్, బొద్ధం శ్రీకాంత్,బొర్ర ప్రవీణ్, లల్లు యాదవ్ కమ్మ సాయి, ఏ.యాదయ్య,జి. వెంకటేష్,శ్రీనివాస్,రమేష్,ఎర్ర ప్రశాంత్, కార్తీక్,అఖిల్ ,ఆవుల అరవింద్,ఎర్ర పరశురామ్, కొమ్మ గళ్ళ శ్రీకాంత్,ఎర్ర రఘు, ముట్పురి స్వామి, ఎర్ర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ ఆశయాల సాధనకు సంకల్పం

**హిందుస్తాన్ వైమానిక సంస్థ అనుసూచిత కులాలు, గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**






కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14 (నగర నిజం ప్రతినిధి):హిందుస్తాన్ వైమానిక సంస్థ అనుసూచిత కులాలు, గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. బాబాసాహెబ్ చూపిన మార్గాన్ని స్మరించుకుంటూ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామ్మోహన్ రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు సమాజానికి దిశానిర్దేశం చేస్తాయని, ప్రతి ఒక్కరూ వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న సతీష్ కుమార్ మాట్లాడుతూ, బాబాసాహెబ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు ప్రసాద్, ఇతర వెనుకబడిన వర్గాల సంక్షేమ సంఘ అధ్యక్షుడు రవికుమార్ ముదిరాజు, మానవ వనరుల ఉప ప్రధాన అధికారి సూర్యకాంత్ రావు, పద్మజ, సమీర్, నాగరాణి, పన్నెలాల్, జవహార్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా అనుసూచిత కులాల సంఘ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి తిమ్మయ్య, గిరిజన సంఘ ప్రధాన కార్యదర్శి కిషన్, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆదిత్య, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సభ్యులు పల్లవి, స్వేత, దనుంజయ్, జై భీమ్ యువజన సభ్యులు అంజనేయులు, మహేందర్, శశి, విజయ్, అజయ్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమం మొత్తం అంబేద్కర్ ఆశయాలపై చర్చలు, స్ఫూర్తిదాయక ప్రసంగాలతో కొనసాగి, సమానత్వం మరియు సామాజిక న్యాయం పట్ల తమ కట్టుబాటును పాల్గొన్నవారు వ్యక్తం చేశారు.

# చైతన్యపురిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు







ఎల్బీనగర్, ఏప్రిల్ 14 (నగర నిజం): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చైతన్యపురి డివిజన్ పరిధిలోని మారుతీనగర్, మున్సిపల్ కాలనీ, అంబేద్కర్ నగర్ కాలనీల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, తోట మహేష్ యాదవ్, శివ ప్రకాష్ హాజరై అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అపారమని, ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు శంకర్, జలంధర్, వీరబాబు, మహేష్, ఉపేందర్, వెంకన్న, నరేష్, రామస్వామి, వెంకటేశ్వర్లు, ముతయ్య, మల్సూర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సిద్ధాంతాలు దేశ నిర్మాణానికి బలమైన పునాది

**బీసీ వెల్ఫేర్ అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ శ్రీధర్ దుగుంట్ల**



ఎల్బీనగర్ ఏప్రిల్ 14 (నగర నిజం):భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సామాజిక న్యాయం, సమానత్వం అంశాలపై చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా "బీసీ వెల్ఫేర్ అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ శ్రీధర్ దుగుంట్ల మాట్లాడుతూ" అంబేద్కర్ సిద్ధాంతాలు దేశ నిర్మాణానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడిస్తేనే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. యువత అంబేద్కర్ ఆశయాలను అర్థం చేసుకుని సమాజంలో మార్పుకు కారకులవ్వాలని, విద్య ద్వారా ఎదిగి సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, గౌడ సంఘ నాయకులు కూరెళ్ళ వేములయ్య గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ కృషి వల్లే సామాజిక న్యాయం సాధ్యమైందని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్ర యాదవ్, నారి మల్లేష్ కురుమ తదితర నాయకులు పాల్గొని అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.

# గ్రామీణ యువతలో నైపుణ్యాభివృద్ధికి ఉచిత శిక్షణలు అభినందనీయం

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**కురుమిద్దలో శిక్షణ పొందిన యువతకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవం**






ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 14 (నగరనిజం) : యాచారం మండలం కురుమిద్ద గ్రామంలోని యంబి కర్మెల్ ప్రార్థనా మందిరంలో గత మూడు సంవత్సరాలుగా యువతీ యువకులకు ఉచితంగా అందిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడంతో మంగళవారం సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్ రెడ్డి రంగారెడ్డి శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ మరియు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని, ఈ శిక్షణతో యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో ఇలాంటి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు కావాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. శిక్షణ పొందిన యువత తమ జీవితాల్లో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఉచిత కంప్యూటర్ శిక్షణలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని సూచించారు. అనంతరం చర్చి పాస్టర్, సంఘస్తులను ఎమ్మెల్యే అభినందించారు. అంతకుముందు అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు, ఏసిపి కేవీపీ రాజు, సీనియర్ పాస్టర్ రెవరెండ్ జి.డేవిడ్ రాజ్, పాస్టర్ కె.దినాకర్, పాస్టర్ కె.రవీందర్, మాజీ ఉపసర్పంచ్ గోపాలి జోసెఫ్, సంఘం సీనియర్ సభ్యులు కల్లేపల్లి సోమలింగం, పి.పౌలు, జి.లక్ష్మయ్య, జి.రవికుమార్, ఎం.రామచంద్రి, కె.మహేందర్, కె. జాన్, బి.శ్యామ్, పి. రమేష్, టి.కిరణ్, జి.దేవదాస్, జి.కిరణ్, జి.మహేందర్, పి.గణేష్, పి.రమేష్, ఎం.మహేందర్, కె.లాజర్, కె.కృష్ణ, గ్రామ పాలకవర్గ సభ్యులు, సంఘస్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# -అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి - రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్

**రాజేంద్రనగర్ నియోజకవర్గం లో వాడ వాడలా పర్యటించిన నరేందర్**

**అంబేద్కర్ కు ఘనంగా నివాళి అర్పించిన నరేందర్**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 14(నగరనిజం ప్రతినిధి):రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన బాటలో యువత నడుచుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ పిలుపునిచ్చారు. అంటరానితనం నిర్మూలన కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి చారిత్రాత్మకమని నరేందర్ కొనియాడారు. దళితులు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నారు అంటే అది అంబేద్కర్ పెట్టిన బిక్షేనని నరేందర్ ప్రశంసించారు. మంగళవారం నాడు బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ మేరకు నియోజకవర్గంలోని పలుచోట్ల నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నరేందర్.... ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. పలు ప్రాంతాల్లో ఆయన ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నరేందర్.... నేటి సమాజంలో దళితులకు రాజ్యాంగబద్ధంగా హక్కులు దక్కుతున్నాయి అంటే అందుకు మహనీయుడు అంబేద్కర్ చేసిన కృషి ఫలితమేనని ఆయన కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితంగా నేడు బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు దక్కుతున్నాయని నరేందర్ కొనియాడారు. ఈ నేపథ్యంలో మహనీయుడు అంబేద్కర్ చూపిన బాటలో యువత నడుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం యువకులు నడుం బిగించాలని ఆయన యువతకు దిశా నిర్దేశం చేశారు.

నగరనిజం

15 బుధవారం,ఏప్రిల్,2026

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఐలాపురం నాగరాజ్



నగర నిజం ఏప్రిల్ 14 సంగారెడ్డి జిల్లా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని మంగళవారం ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధి వీకర్ సెక్షన్ కాలనీలో గల అంబేద్కర్ విగ్రహానికి స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఐలాపురం నాగరాజు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు రూపుమాపి అందరికీ సమ న్యాయం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో..స్థానిక కాంగ్రెస్ నాయకులు ఐలాపురం నాగరాజు, రఘునాయక్,స్వామి,సతీష్ గౌడ్, ఎస్సీ సంఘం అధ్యక్షులు ఉషయ్య,ఉప ఉపాధ్యక్షులు డప్పునరసింహులు,బాలరాజ్, యూత్ కాంగ్రెస్ లీడర్,పర్శరాములు, ఎరుపుల నాగరాజు, విట్టల్, దాసు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ' ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి సత్కారం '




ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 14 ( నగరనిజం ) : యాచారం మండలం కురుమిద్ద గ్రామానికి ఉచిత కంప్యూటర్ శిక్షణ పూర్తిచేసుకున్న యువతి,యువకులకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మంగళవారం కాంగ్రెస్ యువనాయకులు పంది గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే రూ. 225 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం నిజంగా హర్షణీయం అన్నారు. ప్రతి పేదవాడికి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అందుతున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అభివృద్ధి బాటలో నడిపించడం అభినందనీయమన్నారు. ప్రజా సంక్షేమానికి అనునిత్యం పరితపించే గొప్ప నాయకుడు మల్ రెడ్డి రంగారెడ్డి అని అన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలన్నారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

# బడుగు, బలహీన వర్గాలంతా ఏకం కావాలి

## -కామ్రేడ్ పానుగంటి పర్వతాలు-

**శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీపీఐ నేతలు పానుగంటి పర్వతాలు, ఆర్ యాదగిరి, నర్రాగిరి**

**అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళి అర్పించిన కమ్యూనిస్టు నేతలు**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 14(నగరనిజం ప్రతినిధి):అంబేద్కర్ ఆశయాలు నిజం కావాలంటే అగ్రవర్ణాలకు వ్యతిరేకంగా బహుజనులంతా ఏకం కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు. అగ్రవర్ణాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా బడుగు బలహీనవర్గాలను ఏకం చేయడానికి బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని పర్వతాలు పేర్కొన్నారు. మంగళవారం నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకొని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన వేడుకల్లో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి, పార్టీ మండల కార్యదర్శి నర్రా గిరి, ఏఐటీయూసీ నేత శీను పాల్గొన్నారు. ఈ మేరకు అంబేద్కర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీపీఐ రాష్ట్ర నేత పానుగంటి పర్వతాలు... అగ్రవర్ణాల దురహంకారానికి వ్యతిరేకంగా బడుగు బలహీనవర్గాలను ఏకం చేయడానికి అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. హక్కుల సాధన కోసం బహుజనులు అంతా ఏకమై పోరాటాలు చేయాలని అంబేద్కర్ ఆనాడే పిలుపునిచ్చారని పర్వతాలు చెప్పారు. మనుధర్మానికి వ్యతిరేకంగా బహుజనులు ఉద్యమాలు చేయాలని అంబేద్కర్ ఆనాడే చెప్పారని పానుగంటి పర్వతాలు గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాలతో పాటు బహుజనులందరినీ రాజ్యాధికారం వైపు నడిపించడానికి అంబేద్కర్ అహర్నిశలు శ్రమించారని ఆయన స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాలు విద్యతో పాటు ఆర్థికంగా పైకి ఎదిగితేనే రాజ్యాధికారం సాధ్యమని పానుగంటి పర్వతాలు అభిప్రాయపడ్డారు. మనువాదంతో పాటు అగ్రవర్ణాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాటం చేయడానికి ప్రజా సంఘాలన్నీ ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందని పర్వతాలు గుర్తు చేశారు.

# అంబేద్కర్ కు పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారుల ఘన నివాళి

**శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం, సీఐ ప్రమోద్ కుమార్, శంషాబాద్ జోన్ డిప్యూటీ కమీషనర్ సుమన్ రావు**



రాజేంద్రనగర్ ఏప్రిల్ 14(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం నాడు అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని శంషాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏసీపీ నాగభూషణం, సీఐ ప్రమోద్ కుమార్ తో పాటు జీహెచ్ఎంసీశంషాబాద్ జోన్ డిప్యూటీ కమీషనర్ సుమన్ రావు తదితర అధికారులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. తలకు నీలి రంగు వస్త్రాలు ధరించి అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఏసీపీ నాగభూషణం, సీఐ ప్రమోద్ కుమార్, డిప్యూటీ కమీషనర్ సుమన్ రావు.... అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ దేశానికి దారి చూపిన గొప్ప మహనీయుడని వారు పేర్కొన్నారు. నేడు ప్రజలందరికీ రాజ్యాంగబద్ధంగా సమాన హక్కులు దక్కుతున్నాయి అంటే అది అంబేద్కర్ కృషి వల్లనేనని వారు గుర్తు చేశారు.

# బాలానగర్‌లో అంబేద్కర్ విగ్రహం...

## బాబాసాహెబ్ ఆశయాలకు ప్రతీకగా ఘనంగా జయంతి వేడుకలు





హైదరాబాద్ , ఏప్రిల్ 14 (నగర నిజం ప్రతినిధి):రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బాలానగర్ ప్రాంతంలో అంబేద్కర్ ఆశయాలను ప్రతిబింబించే విధంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. దళిత సోదరుల ఐక్యత, స్వాభిమానం, సామాజిక న్యాయం పట్ల కట్టుబాటును చాటేలా ఈ వేడుకలు విశేషంగా ఆకట్టుకున్నాయి.తెలంగాణ రాష్ట్ర దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు ఆదిముళ్ల రాము అధ్యక్ష పదవిలో ఉన్న సమయంలో, బాలానగర్ ప్రధాన రహదారిపై అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు తీసుకున్న చొరవ విశేషంగా ప్రశంసలు అందుకుంది. ఈ విగ్రహ ప్రతిష్టాపనకు కూకట్పల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు మాధవరం కృష్ణారావు సహకారం అందించగా, విగ్రహ దాత నోముల సుదీప్ పటేల్ ఆర్థిక సహాయంతో ఈ కార్యం విజయవంతమైంది.దళిత సమాజం అత్యంత గొప్ప పండుగగా భావించే అంబేద్కర్ జయంతి వేడుకలను మరింత వైభవంగా నిర్వహించాలనే సంకల్పంతోనే ఈ విగ్రహాన్ని ప్రతిష్టించినట్లు ఆదిముళ్ల రాము పేర్కొన్నారు. ఈ విగ్రహం ద్వారా బాబాసాహెబ్ ఆశయాలు తరతరాలకు స్ఫూర్తినిస్తాయని, సమానత్వ సమాజ నిర్మాణానికి మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ రోజు జరిగిన జయంతి కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు మాధవరం కృష్ణారావు,

**విగ్రహ దాత నోముల సుదీప్ పటేల్,**

స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, విగ్రహ వ్యవస్థాపకుడు ఆదిముళ్ల రాము, సుంకే దీప్తి, సుంకే రమణ్ కుమార్, మేడి అశోక్, గిడిమెట్ల రమేష్, అమర్నాథ్, నల్ల విల్సన్, కలమూరి శ్రీనివాస్ రావు, చింతా నర్సింగ్, సూర్య నారాయణ, మహంకాళి శంకర్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో బాబాసాహెబ్ చూపిన మార్గం, ఆయన సాధించిన విజయాలు, సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. సమాన హక్కులు, విద్య, స్వాభిమానం, సామాజిక న్యాయం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకలను విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. బాలానగర్ ప్రాంతంలో ఈ కార్యక్రమం సామాజిక చైతన్యానికి కొత్త దిశగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# రాజ్యాంగ నిర్మాతగా, భారతదేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్



విజయనగరం ఏప్రిల్ 14(నగరనిజం న్యూస్)భారత రాజ్యాంగ నిర్మాతగా, భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం.. భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఏపీ సివిల్ రైట్స్ చెర్మెన్ కరణం తిరుపతి నాయుడు అన్నారు.భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వజయంతి సందర్భంగా విజయనగరం లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.ఈ సందర్బంగా తిరుపతి నాయుడు మాట్లాడుతూ అంబేత్కర్ సేవలను స్మరించుకుంటూ.. ఆ మహనీయుడికి ఇవే మా ఘన నివాళులు అని అన్నారుభారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహోన్నతమైన వ్యక్తి. సామాజిక సంస్కర్త, విద్యావేత్త, ఆర్థిక నిపుణుడు, న్యాయకో విధులు, రాజనీతిజ్ఞుడు, రాజ్యాంగ ప్రదాత, దేశ భక్తుడు, సమానత్వం సమన్యాయం, స్త్రీలకు చదువుకునే హక్కు, ఉద్యోగాల్లో హక్కు, కులం నిర్మూలన, అన్ని మతాలకు ఈ దేశంలో స్వేచ్ఛ, ఇన్ని గొప్ప గుణాలున్న అంబేద్కర్ అనికొనియాడారు.ఆయనను ఒక్క కులానికి పరిమితం చేయడం మన దురదృష్టకరం మన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**పులిమామిడి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎంబడి రమేష్**




మహేశ్వరం ఎప్రిల్ 14, (నగరనిజం) :అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పులిమామిడి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎంబడి రమేష్ పేర్కొన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా కందుకూరు మండల పులిమామిడి గ్రామ రమేష్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ముందు అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ఆయన సూచించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే నేడు భారతదేశం నడుస్తుందంటే ఎంతో గొప్ప విషయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాపగల రాములు పంచాయతీ కార్యదర్శి రాజు గౌడ్ వత్తుల నారాయణ, ఆన్ గౌని పాండు గౌడ్ ,గంగవరం మల్లయ్య, బుక్క పాండురంగ రెడ్డి బాణాల వెంకటేష్ చారి, వార్డు మెంబర్ పాపగల మహేష్, బట్టు ఆంజనేయులు, గంగవరం మల్లేష్, జాల ప్రవీణ్, ఆనేగౌని వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి ' అంబేద్కర్ '

**డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి**

**సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుగ్గరాములు**

**కప్పపహాడ్ గ్రామంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 14 ( నగరనిజం ) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుగ్గరాములు తెలిపారు. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బుగ్గరాములు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పీడిత ప్రజల ప్రతాపం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమన్నారు. అంటరానివారికి చదువు, సంపద కు నోచుకోని అభాగ్యులకు వెలుగులు పంచిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. తన జీవితం మొత్తం అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారని తెలిపారు. భారతదేశం అసమానలతో కూడిన నిచ్చెన మెట్ల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. లింగ వర్ణ భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించాలన్నారు. వేల సంవత్సరాలుగా అనేక అసమానతలు కలిగిన దేశంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించే విధంగా భారత రాజ్యాంగాన్ని రచించారనీ తెలిపారు. రిజర్వేషన్ల ద్వారా వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు వచ్చాయన్నారు. మహిళలకు సమాన హక్కు కావాలని తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి మహిళా పక్షపాతిగా నిలిచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని కాపాడడం కోసం ప్రతి పౌరుడు కంకణబద్ధులై ఉండాలన్నారు. పేదరికం లెక్కచేయకుండా ఉన్నత చదువులు చదివినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నత ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలన్నారు. బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థలమిచ్చిన కప్పపహాడ్ ముస్లిం సోదరులకు, సహకరించిన గ్రామ పెద్దలకు, రాజకీయ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, మాజీ ఎంపీటీసీ జంగయ్య, మాజీ ఉపసర్పంచ్ మునిర్, సీపీఎం గ్రామ కార్యదర్శి ప్రభుదాస్, శాఖ కార్యదర్శి విగ్నేష్, నాయకులు, వార్డు సభ్యులు ఆనంద్, లక్ష్మారెడ్డి, బాల్ రాజ్, అలివేలు, విజయ, శంకర్, మహిళ సంఘం జిల్లా అధ్యక్షులు విజయమ్మ, సీపీఎం నాయకులు ఇందిరా, నిట్టు నరసింహా, దాసు, రవి, సురేష్, శంకర్, శ్రీనివాస్, బిక్షపతి, రఘు, అశోక్, కాంగ్రెస్ నాయకులు ఉడుతల సతీష్, బుట్టి నరేష్, టిఆర్ఎస్ నాయకులు జలందర్, వీరయ్య, యాదయ్య, బీజేపీ నాయకులు బూడిద వెంకట్ రెడ్డి, శ్రీశైలం, అంజయ్య, నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానాట్య మండలి రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలి

**ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు అనుపాటి గణేష్**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 14 ( నగరనిజం ) : ప్రజానాట్య మండలి రాష్ట్ర 3వ మహాసభలు, జానపద ఉత్సవాలు నేడు బుధవారం 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు హైదరాబాద్ రవీంద్రభారతిలో జరుగుతున్నట్లు ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు అనుపాటి గణేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కళ కళ కోసం, కాదు, కళా ప్రజల కోసం అనే నినాదంతో అనునిత్యం ప్రజా సమస్యలపై కాలుకు గజ కట్టి భుజాన గొంగడేసి గుంతెత్తి పాడుతూ పోరాటం చేస్తున్న సంఘం ప్రజానాట్యమండలి అని గుర్తు చేశారు. ప్రజానాట్యమండలి అక్షరాస్యత ఉద్యమం, మూఢనమ్మకాలు, కుల నిర్మూలన, ప్రస్తుతం యువతను చెడుదారి పట్టిస్తున్న డ్రగ్స్ గంజాయి వంటి అనేక సమస్యలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యవంతం చేస్తుందన్నారు. ప్రజానాట్యమండలి, ఈ జానపద ఉత్సవాలకు డప్పు, ఒగ్గు, నృత్య భగవత, బైండ్ల, గుస్సాడి, గోసంగి లాంటి అనేక రంగాలకు చెందిన కళాకారులు పెద్ద ఎత్తున రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభానికి సినీ రచయిత సుద్దాల అశోక్ తేజ, ప్రజావాగ్గేకారుడు, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, ప్రకాష్ రాజ్, తమ్మారెడ్డి భరద్వాజ్, అజయ్ ఘోష్ లాంటి సినీ ప్రముఖులు హాజరు కావడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలలో కళాకారులకు గుర్తింపుకార్డులు, ఇన్సూరెన్స్, పింఛన్లు మొదలైనవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందన్నారు. కావున ప్రజానాట్యమండలి రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# మహోన్నత విలువలను భారతదేశానికి అందించిన మహా వ్యక్తి బి ఆర్.అంబేద్కర్



హైద్రాబాద్ ఏప్రిల్ 14 (నగర నిజం)స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే మహోన్నత విలువలను భారతదేశానికి అందించిన మహా వ్యక్తి బి ఆర్. అంబేత్కర్ అని రెడ్ క్రాస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భీమ్ రెడ్డి అన్నారు. బీఆర్ అంబేత్కర్ 135 జయంతి పురస్కరించుకొని దోమలగూడలోనిభారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, కార్యాలయం నుండి ట్యాంక్ బ్యాండ్ అంబేత్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్బంగా భీమ్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి స్వార్ధం లేకుండా కుటుంబన్ని సహితం పక్కన పెట్టి దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం రాజ్యాంగాన్ని నిర్మించి రాజ్యాంగ నిర్మాతగా భారతదేశానికి దిక్సూచిగా నిలిచిన మహానుభావుడని కొనియాడారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ బాల భటుల ఉద్యమము ప్రతి విద్యార్థికి చేరే విధంగా ప్రణాళిక సిద్ధం చేసి , ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులకు తప్పనిసరి ఇందులో చేరే విధంగా , చర్యలు తీసుకున్నారు,ఉపాధ్యాయులకు ట్రైనింగ్ ఇప్పించి , రాష్ట్ర ప్రభుత్వము ద్వారా ప్రత్యేక నిధులను కేటాయించి వారికి ప్రోత్సాహమును ఇస్తున్నందుకు స్కౌట్ వ్యవస్త ఊపిరి పీల్చుకొని పరుగులు పెడుతతొందన్నారు.ఈ కార్యక్రమం లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్,హైద్రాబాద్ జిల్లా,సెక్రటరీ వి. లక్ష్మణ్ నాయక్ , జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# కవిత్వం సమాజ ప్రయోజనకారి కావాలి రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



హైద్రాబాద్ ఏప్రిల్ 14 (నగరనిజం న్యూస్ )కవిత్వం సమాజ ప్రయోజనకారి కావాలని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య అన్నారు.హైదరాబాద్ లోని విద్యానగర్ జాతీయ బి. సి.భవన్లో డా. పాండాల మహేశ్వర్ రచించిన మానవ సంతుష్టులు అనే పుస్తకాన్ని తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు డా. నాళేశ్వరం ఆవిష్కరణ చేశారు.కార్యక్రమం తెలంగాణ కవుల సంఘ ఆధ్వర్యంలో సుతారపు వెంకట నారాయణ అధ్యక్షత వహించగా ఆ సంఘ బాధ్యులు డా. ఎం. నాగేశ్వర్ రావు అనుముల ప్రభాకరాచారి మధు పున్న విజయలక్ష్మి దొడ్ల విజయ బ్రహ్మాచారి వివిధ జిల్లాల కవులు కవయిత్రులు రామకృష్ణ చంద్రమౌళి రఘుశ్రీ బొడ్డోజు మల్లికార్జునాచారి శోభాదేశాపాండే కోదాటి అరుణ డా. విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వంజరి సంఘానికి వెంటనే ఎన్నికలు జరపాలి



హైద్రాబాద్ ఏప్రిల్ 14 (నగరనిజం న్యూస్)పదవీకాలం ముగిసి ఏడాది గడుస్తున్న ఇంకా ఎన్నికలు జరపకుండా కోట్ల రూపాయల సంఘం నిధులు ఇష్టరీతిన వెచ్చించడం పట్ల తెలంగాణ వంజరి సంఘం ముఖ్యుల సమావేశం ఆక్షేపణ వ్యక్తం చేసింది.తార్నాకలోని తెలంగాణ వంజరి సంఘం కార్యాలయంలో తెలంగాణ వంజరి సంఘం ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులుతెలంగాణ వంజరి సంఘం లో జరుగుతున్న పరిణామాలు కులానికి సంఘానికి శ్రేయస్కరం గా లేవని సంఘానికి నూతన బైలా ప్రకారంవెంటనే ఎన్నికలు నిర్వహించాలని, ఉప్పల్ బాగా ఎత్తులో నిర్మిస్తున్న ట్రస్ట్ ట్రస్టును సంఘానికి అనుసంధానం చేయాలని ట్రస్ట్ ను విస్తరించాలని వెంటనే ఎన్నికల కమిటీని ప్రకటించాలని డిమాండ్ చేసింది. కులస్తులు ఎన్నోసార్లు సమావేశాలు నిర్వహించి సంఘాన్ని పద్ధతి ప్రకారం నడపాలని సూచిస్తే అధికారం బలంతో ఇష్టం ఉన్నట్లు నిధులు వెచ్చిస్తూ సంఘాన్ని తాకట్టుపెట్టి అప్పులు తెచ్చి మరి ఉప్పల్ బాగాయత్తు భవనం నిర్మించడం పట్ల సమావేశం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆదివారం 19వ తారీఖు నాడు వరకు ఈ విషయంలో స్పష్టత ఇవ్వకుంటే రాష్ట్రంలో ఉన్న కులస్తులందరినీ ఏకతాటిపైకి తెచ్చి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వంజరి సంఘం మాజీ అధ్యక్షులు కాలేరు విశ్వనాథం, కొండే బిక్షపతి, , భానుక ఆంజనేయులు సాల్వేరు కృష్ణ, ఎదుగని హరినాథ్ గోపాల్ రమేష్, దాత్రిక ధర్మరాజు, ముజకరి రవీందర్, లవంగు ఆంజనేయులు దాత్రిక కాశీనాథ్ నవాత్ రాజేందర్ పిట్టల అంజయ్య బిల్లంకి నరసింహారావు కాలేరు యుగంధర్ అనంతుల అనిల్ విటల్ రవి, విటల్ నారాయణ దేనిక అనిల్ మహదేవ్ ముండే కేంద్రీ మురళీకృష్ణ కాలేరు సాయి బాబా ఎదగని వెంకటేష్ మల్లా కు ఆనంద్ మైసరి రాధాకృష్ణ పోతనకు సతీష్, రత్నం కోటాజి కొండేరి నగేష్ విటల్ శ్రీనివాసరావు ముజకరి దినేష్ కానుకంటి శివప్రసాద్ వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



**ఇబ్రహీంపట్నం మండలం తుర్కగూడ గ్రామంలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం ఆయన యొక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన గ్రామ సర్పంచ్ ఏనుగు నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.**

**ఇబ్రహీంపట్నం / నగరనిజం**

# అంబేద్కర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నేతల ఘన నివాళులు

**హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు సయ్యద్ ఖలీద్"**

**"హైదరాబాద్ డీసీసీ జనరల్ సెక్రటరీ కొండ నళిని గౌడ్"**





హైదరాబాద్, ఏప్రిల్ 14 (నగర నిజం): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా నర్సింగ్ నగర్, ఉప్పుగూడ, చాంద్రాయణగుట్ట ప్రాంతాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి "హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు సయ్యద్ ఖలీద్" ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజంలో సమానత్వం సాధించడంలో ఆయన చూపిన మార్గం ఎంతో ప్రాముఖ్యత కలిగినదని పేర్కొన్నారు. "హైదరాబాద్ డీసీసీ జనరల్ సెక్రటరీ కొండ నళిని గౌడ్" మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. యాకత్‌పురా ఇన్‌చార్జ్ రవిరాజ్, చాంద్రాయణగుట్ట ఇన్‌చార్జ్ బోయ నాగేశ్, బహదూర్‌పురా ఇన్‌చార్జ్ రాజేష్, స్పోక్స్‌పర్సన్ ప్రదీప్ గౌడ్ (లడ్డూ), సెక్రటరీ సురేష్ గౌడ్ మాట్లాడుతూ యువత అంబేద్కర్ ఆలోచనలను అనుసరించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.

# ఘనంగా డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**అంబేద్కర్ విగ్రహానికి పూల మాల ఘన నివాళులు అర్పించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 14:::డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తాండూర్ బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి స్వార్ధం లేకుండా కుటుంబాన్ని సహితం పక్కన పెట్టి దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం రాజ్యాంగాన్ని రచించిన, రాజ్యాంగ నిర్మాతగా భారతదేశానికి దిక్సూచిగా నిలిచిన మహానుభావుడని కొనియాడారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ కన్వీనర్ కరణం పురుషోత్తమరావు కౌన్సిలర్ జుంటుపల్లి వెంకట్, వడ్డే శ్రీనివాస్, నీరటి రామలింగం, వెంకట్, రాములు, రమేష్,బీర్కట్ రఘు, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# బైరామలగూడ-కర్మాన్ ఘాట్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





ఎల్బీనగర్, ఏప్రిల్ 14 (నగర నిజం): బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా బైరామలగూడ మరియు కర్మాన్ ఘాట్ చౌరస్తాల్లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంగం నాయకులు నరేష్, రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో "లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు," సినీ నటులు పసునూరి శ్రీనివాస్ గుప్త, "మాధవ్ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్" తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే పప్పీ సుధాకర్, సురేష్, సుందూరు సతీష్, వెంకటేష్ మరియు వివిధ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో సమానత్వం, న్యాయం కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

# ఇండియన్ ప్రజా కాంగ్రెస్ ఆఫీసులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



హైద్రాబాద్ ఏప్రిల్ 14 (నగరనిజం):ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్ లిబర్టీ ప్లాజా బషీర్ బాగా హైదరాబాద్ నందు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబి శ్రీధర్, తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధనకై అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో మహిళా ప్రెసిడెంట్ డాక్టర్ పద్మిని అడ్వైజర్ చిత్ర ఫౌండర్ మెంబర్ రాజు యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నవీన్ సభ్యులు నాదెండ్ల అనసూయ సరిత జనార్ధన్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ గుడ్‌నైట్ రీఫిల్స్‌పై కఠిన చర్యలు...

## హైదరాబాద్‌లో పోలీసుల మెరుపు దాడులు, వేల సంఖ్యలో స్వాధీనం



హైదరాబాద్, ఏప్రిల్ 14 (నగర నిజం ప్రతినిధి):నగరంలో నకిలీ దోమల నివారణ ఉత్పత్తుల విక్రయాలను అరికట్టేందుకు తెలంగాణ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన దోమల నివారణ ఉత్పత్తి "గుడ్‌నైట్"కు సంబంధించిన నకిలీ రీఫిల్స్ విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు, సంబంధిత సంస్థ ప్రతినిధులతో కలిసి హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భారీ మొత్తంలో నకిలీ గుడ్‌నైట్ ద్రవ వాయు యంత్ర రీఫిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత సంస్థ అందించిన సమాచారం, సహకారంతో నిర్వహించిన ఈ చర్యలు మార్కెట్‌లో నకిలీ ఉత్పత్తుల చలామణీని అరికట్టడంలో కీలకంగా మారనున్నాయి. ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగించే ఇలాంటి ఉత్పత్తుల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు హైదరాబాద్‌లోని జాంబాగ్ ప్రాంతంలో పోలీసులు, దర్యాప్తు బృందాలు సంయుక్తంగా నిర్వహించిన మెరుపు దాడిలో భారీ ఎత్తున నకిలీ సరుకులు పట్టుబడ్డాయి. నకిలీ గుడ్‌నైట్ రీఫిల్స్‌ను నిల్వ ఉంచిన ఓ భారీ చిల్లర సరఫరా కేంద్రంపై దాడి చేసి సుమారు 3,600 నకిలీ రీఫిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ వ్యవహారానికి పాల్పడిన నిందితులపై కాపీరైట్ చట్టం 1957లోని సెక్షన్ 63తో పాటు భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్ 318(4) కింద కేసు నమోదు చేశారు. ఈ కేంద్రానికి సంబంధించిన సరఫరా మార్గాలు, పంపిణీ వ్యవస్థలపై అధికారులు నిశితంగా విచారణ కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాలకు ఈ నకిలీ ఉత్పత్తుల సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. నకిలీ ఉత్పత్తుల వ్యాపారం చేసే వారికి ఈ దాడి గట్టి హెచ్చరికగా నిలుస్తుందని పోలీసులు పేర్కొన్నారు. వినియోగదారుల నమ్మకాన్ని కాపాడటమే కాకుండా, వారి ఆరోగ్య భద్రత కోసం ఇలాంటి చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత సంస్థ ప్రతినిధి అశ్విన్ మూర్తి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా నకిలీ ఉత్పత్తుల విస్తరణ ఆందోళనకరమని తెలిపారు. అసలైన ఉత్పత్తులను పోలి ఉండే ఈ నకిలీ వస్తువులు చట్టవిరుద్ధమే కాకుండా ప్రజల ఆరోగ్యానికి హానికరమని హెచ్చరించారు. వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు అందించడంలో తమ సంస్థ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. మార్కెట్‌లో నకిలీ ఉత్పత్తులు చలామణీలో ఉన్న నేపథ్యంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, అధికారిక రసీదు ఉన్న దుకాణాల్లోనే కొనుగోలు చేయాలని సూచించారు. ఎక్కడైనా నకిలీ ఉత్పత్తులపై అనుమానం ఉన్నా వెంటనే సంబంధిత సంస్థకు సమాచారం అందించాలని కోరారు.

# పీఆర్‌టీయూటీఎస్ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



రాయికల్, ఏప్రిల్ 14 (నగర నిజం) : పీఆర్‌టీయూటీఎస్ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. దేశ రాజ్యాంగ నిర్మాతగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ నాయకులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ సమాజ సేవలో ముందుండాలని ప్రతిజ్ఞ చేశారు.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం



ఖమ్మం, 14 ఏప్రిల్ (నగర నిజం) :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనన్న, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురామ్ రెడ్డి, డీసీసీ ఖమ్మం అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా తూములూరి లక్ష్మీ నరసింహారావు ప్రమాణ స్వీకారం చేసి నియామక పత్రాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అభినందనలు తెలియజేసి, బాధ్యతలను సమర్ధంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం తూములూరి లక్ష్మీ నరసింహారావు తనకు బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# భారత రాజ్యాంగ నిర్మాణంఅంబేత్కర్ చేసిన కృషి ఆమోగం

**మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్**





యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 14 (నగరనిజం న్యూస్) యాదాద్రి భువనగిరి జిల్లా -- భువనగిరి పట్టణం లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణ కేంద్రంలో రోజు పొడవునా నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పాల్గొన్నారు. ఉదయం కార్యక్రమాల భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించినపాదయాత్రలో పాల్గొని, అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో విస్తరింపజేశారు. తరువాత అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ , అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన చేసిన విశేష కృషి, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం, బడుగు బలహీన వర్గాలఅభ్యున్నతికి అంకితభావంతో చేసిన సేవలు దేశానికి మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు. 'Educate, Agitate, Organize' అనే అంబేద్కర్ సిద్ధాంతం ప్రతి ఒక్కరూ ఆచరించాల్సినదని, సమానత్వ సమాజ నిర్మాణం కోసం ఆయన చూపిన దారిలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం, సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో సమానత్వం, న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# గ్రామ గ్రామాన రాజ్యాంగ పీఠికలు చదవాలి అందరికి రాజ్యాంగం పై అవగాహన కల్పించాలి

**అదే అంబేద్కర్ కు నిజమైన నివాళి**





ఖమ్మం: (నగర నిజం బ్యూరో )ఏప్రిల్ 14,ఖమ్మంగ్రామ గ్రామాన రాజ్యాంగ పీఠికలు చదవాలని, అందరికి రాజ్యాంగం పై అవగాహన కల్పించాలని, అదే అంబేద్కర్ కు నిజమైన నివాళి అని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ముందస్తుగా సోమవారం సాయంత్రం రఘునాథ పాలెం మండలంలోని పువ్వాడ ఉదయ్ నగర్ లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే, అంబేద్కర్ జయంతి మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా తలపెట్టిన ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తొలుత గుండె సంబంధిత వైద్య నిపుణులు డాక్టర్ గోపీనాధ్ మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాల సందర్భంగా భారత రాజ్యాంగ పీఠికను గ్రామగ్రామాన తీసుకెళ్లి, ప్రజలకు రాజ్యాంగంపై అవగాహన కల్పించాలని సూచించారు. అదే అంబేద్కర్ కు మనం సమర్పించే నిజమైన నివాళి అని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ.. సామాజిక బాధ్యత వహించి ప్లే బ్యాక్ సొసైటీ ద్వారా సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలని సూచిస్తూ అందరికి రాజ్యాంగంపై అవగాహన కలిగించే విధంగా పాటుపడాలని అన్నారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితీ జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి మాట్లాడుతూ... అంబేద్కర్ భారత రాజ్యాంగం మన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రచించడం మూలాన నేడు మనం రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్నామని, ఇదే స్ఫూర్తితో మహిళా సాధికారత కూడా సాధ్యమని తెలిపారు. వచ్చే ఎన్నికలలో డీ లిమిటేషన్ ద్వారా మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులో రానుందని ఈ సందర్భంగా మనం మన వాటా కోసం సంఘటిత ఉద్యమాలు నిర్వహించాలనిపిలుపునిచ్చారు. న్యాయవాది షేక్.నజీమా మాట్లాడుతూ.. రాజ్యాంగ పీఠికలు చదవడంతోపాటు రాజ్యాంగం పై అవగాహన కల్పిస్తూ..,అంబేద్కర్ కలలు కన్న ప్రజా స్వామ్య వ్యవస్థ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిస్తూ.., అదే అంబేద్కర్ కు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితితొలుత జిల్లా కార్యదర్శి స్పందన ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేకు కట్ చేసి , గ్రామంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితీ రాష్ట్ర అధ్యక్షుడు బాణోత్ భద్రు నాయక్, జేఏసీ నాయకులు దాసరి శ్రీను, అఖిల్, వీరన్న, నాగరాజు, శ్రీనివాస్, బత్తుల సుభద్ర, నల్ల నాగమణి, వినోద, సైదమ్మ, రంగమ్మ, వెన్నెల, స్వాతి, అరుణమ్మ, తిరుపతమ్మ, రాజా, లోకేష్, విజయ, మనోజ్, లక్ష్మీ, శ్రీనివాస్, స్పందన, జ్యోతి, సరోజిని, ఉషా, కోమల, బిందు, లతాదేవీ, జాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు ఘన నివాళులు: పాగర్తి సుధాకర్



ఖమ్మం:(నగర నిజం బ్యూరో) ఏప్రిల్ 14,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నేలకొండపల్లి మండలంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో పైనంపల్లి, చెరువుమాదారం, భైరవునిపల్లి, నేలకొండపల్లి గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు, సంఘ సంస్కర్తగా దేశానికి అపార సేవలు అందించారని తెలిపారు. అంటరానితనం నిర్మూలన, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. స్వతంత్ర భారతదేశపు తొలి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన అంబేద్కర్ న్యాయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో విశేష కృషి చేశారని గుర్తుచేశారు.అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన గోపి, పుట్టా సత్యనారాయణ, కొడమగుండ్ల స్వామిదాస్, తంగెళ్ల సతీష్, గెల్లా చక్రపాణి, పిట్టల సూరిబాబు, మూడు రమేష్, కారంగుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల్ పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు నివాళులు



జగిత్యాల్ ఏప్రిల్ 14 (నగర నిజం) జగిత్యాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ (తహసిల్ ) చౌరస్తా వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ , అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజా గౌడ్ , ఆర్డిఓ పులి మధుసూదన్ , జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ఘటించారు. ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.

## అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘన నివాళులు





నగర నిజం న్యూస్ కాప్రా సర్కిల్, 14 ఏప్రిల్: సాయి నగర్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. సాయి నగర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రశాంత్ కార్తీ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయి నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తల్లిదండ్రులు లేని నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలకు 10 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ చెక్కులను ప్రశాంత్ కార్తీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ద్వారా బడుగు, బలహీన వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కల్పించిన గొప్ప మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. తన కలంతో రాజ్యాంగాన్ని రచించి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహనీయుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ గోగ రావు, జనరల్ సెక్రటరీ ఉదయ్ కుమార్, గజేందర్ రావు, సుధాకర్, పునర్జి, చంటిబాబు, సుబ్బారావు, సునీల్, రాకేష్, దుర్గ ప్రసాద్, నరేష్ రెడ్డి, శ్రవణ్, అనిల్, నారాయణ తదితరులు హాజరయ్యారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్ 798 గ్రాముల గంజాయి స్వాధీనం



నగర నిజం ఏప్రిల్ 13: సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి 798 గ్రాముల గంజాయి మరియు ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బీహార్ రాష్ట్రం సమస్తిపూర్ జిల్లా భగవత్‌పూర్ గ్రామానికి చెందిన సురేష్ రాయ్ (46) ప్రస్తుతం పటాన్‌చెరు మండలం రామేశ్వరం బండ గ్రామంలో నివసిస్తూ డైరీ ఫామ్ నిర్వహిస్తున్నాడు. అయితే గత మూడు నెలలుగా అక్రమంగా గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు గుర్తించారు.నిందితుడు ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరి అటవీ ప్రాంతానికి వెళ్లి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుంచి గంజాయిని కొనుగోలు చేసి, ఆర్టీసీ బస్సు ద్వారా పటాన్‌చెరుకు తరలించేవాడు. ఈ క్రమంలో ఒక కిలో గంజాయిని కొనుగోలు చేసి వస్తుండగా,మార్గమధ్యంలో సుమారు 200 గ్రాములను విక్రయించి, వచ్చిన డబ్బును ప్రయాణ ఖర్చులకు వినియోగించినట్లు పోలీసులు తెలిపారు. మిగిలిన గంజాయిని స్థానిక వ్యసనపరులకు విక్రయించేందుకు సిద్ధమయ్యాడు.ఈ నెల 13న మధ్యాహ్నం సుమారు 3:50 గంటల సమయంలో రామేశ్వరం బండ గ్రామంలోని ఒక డైరీ ఫామ్ వద్దకు చేరుకున్న సమయంలో, ముందస్తు సమాచారం మేరకు పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేయగా 798 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు అధికారి ఎస్. రాజు తెలిపారు.నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## కేబినెట్‌లో కోమటిరెడ్డి సోదరులపై అభ్యంతరం ఏమిటి?



హైద్రాబాద్, 14 ఏప్రిల్ (నగర నిజం) :కేబినెట్‌లో కోమటిరెడ్డి సోదరులు ఇద్దరూ ఉండడంలో ఎలాంటి తప్పు లేదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, పునర్విభజన అంశాలపై ఆయన మంగళవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.పునర్విభజన అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లుగానే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశముందని, ఇది రాజకీయంగా దెబ్బతీసే కుట్రగా భావిస్తున్నామని తెలిపారు. కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించేలా ఉన్నాయని విమర్శించారు.బండి సంజయ్ వ్యాఖ్యలను పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. పొంగులేటి శ్రీనివాస రెడ్డి పై హరీష్ రావు చేసిన ఆరోపణలకు విలువ లేదని చెప్పారు. సంగారెడ్డి, పటాన్ చెరువు ప్రాంతాల్లో పొంగులేటిపై ఎలాంటి భూదందా ఆరోపణలు లేవని స్పష్టం చేశారు. సీతక్కపై బిఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు అవగాహనలేకుండా చేస్తున్నవేనన్నారు.కేబినెట్‌లో కోమటిరెడ్డి వెంకట రెడ్డి కొనసాగాలని, అలాగే రాజగోపాల్ రెడ్డిని కూడా కేబినెట్‌లోకి తీసుకోవాలని ముఖ్యమంత్రికి సూచించినట్లు తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి వివాదం అవసరం లేదన్నారు.పార్టీ పదవుల విషయంలో జరుగుతున్న చర్చలపై కూడా స్పందిస్తూ, భవిష్యత్తులో మార్పులు ఉండవచ్చని చెప్పారు. సామాజిక సమతుల్యతపై కొందరు చేస్తున్న వ్యాఖ్యలను తప్పుబట్టారు. గ్రామస్థాయిలో రెడ్డి, బీసీ వర్గాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు.తనది జనరల్ సీటు అయినప్పటికీ, వచ్చే ఎన్నికల్లో తన భార్యను బీసీ వర్గం నుంచి పోటీ చేయించాలని నిర్ణయించుకున్నానని చెప్పారు. కొన్ని వ్యాఖ్యలు తనను బాధించాయని పేర్కొన్నారు.బిఆర్ఎస్ పాలనలో ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు ఒకే వర్గానికి చెందిన వారే అయినప్పుడు ఎవరూ ప్రశ్నించలేదని విమర్శించారు. పదేళ్ల పాటు దళితుడిని ముఖ్యమంత్రిగా ఎందుకు చేయలేదని అప్పట్లో ఎవరూ అడగలేదని ప్రశ్నించారు.

## డా.బి. ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో కుల వ్యవస్థ రద్దుకై పోరాడుదాం

**ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఓయూలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు: సోమశేఖర్ మాదిగ**



ఉస్మానియా యూనివర్సిటీ ఏప్రిల్ 14 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవ వేడుకలనుఎంఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు దావు ఆదిత్య మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఏంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, విశిష్ట అతిథులుగా ఏంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కొమ్ము శేఖర్ మాదిగ, జాతీయ ఉపాధ్యక్షులు తోకల చిరంజీవి మాదిగలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, ఆధునిక భారతదేశ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యల పుట్టగా ఉన్న భారతదేశానికి, మనుషులుగా చూడబడని దేశ మెజార్టీ సమూహానికి గొప్ప పరిష్కారాన్ని చూపుతూ తన జీవితాన్ని మొత్తం త్యాగం చేసి భారత రాజ్యాంగం న్ని అందించారన్నారు. ప్రపంచంలో కేవలం అంబేద్కర్ జన్మదినోత్సవాన్ని మాత్రమే ప్రపంచ దేశాలన్నీ పండుగగా జరుపుతున్నయని ఆయన జన్మదినమైన ఏప్రిల్ 14వ తేదీనే ప్రపంచ జ్ఞాన దినోత్సవంగా ఐకరాజ్యసమితి ప్రకటించిందని అన్నారు. అంబేద్కర్ కలలుగన్నది సామాజిక న్యాయంతో కూడిన భారతదేశం. భారత రాజ్యాంగం యొక్క లక్ష్యం కూడా అదే ప్రతిబింబిస్తుంది. అంబేద్కర్ దేశంలో కుల నిర్మూలన జరగాలని కలలుగన్నారు.ఆయన స్ఫూర్తిగా అనుగుణంగా అంబేద్కర్ వారసత్వానికి కొనసాగింపు ఉద్యమం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలోని ఎమ్మార్పీఎస్ ఉద్యమమే అని అన్నారు. కులవ్యవస్థలో ఆధిపత్యం బ్రాహ్మణులదే అని వర్ణవ్యవస్థలో కూడా ఆధిపత్యం బ్రాహ్మణులదే అని కుల వ్యవస్థ రద్దు చేయాలని మందకృష్ణ మాదిగ మాట్లాడితే బ్రాహ్మణులు ఉలిక్కిపడుతున్నారని అన్నారు. ఈ బ్రాహ్మణుల చర్యల వల్లనే ఒకనాడు ఉన్న అఖండ భారతవని లేకుండా దేశం ముక్కలైందని దళితులపైన అనగారిన వర్గాలపైన వివక్ష ఇలాగే కొనసాగితే ఉన్న దేశం కూడా ఉండని ప్రమాదం పొంచి ఉన్నదని హితవు పలికారు.కుల వ్యవస్థ రద్దుకై పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం. ఎస్.ఎఫ్ రాష్ట్ర నాయకులు ఏడెల్లి అజయ్ మాదిగ, డాక్టర్ ఎర్ర నాగేంద్రం, కోల హరీష్ మాదిగ, నిశాంత్ మాదిగ, లోకేష్ మాదిగ, ఏడేల్లి శ్రీకాంత్ మాదిగ, దేవరకొండ నంబి మాదిగ, సాయికిరణ్, శివకోటి, సురేందర్, మధుసూదన్, నంబి,సాయి, సుమన్, అరవింద్,రాహుల్, శ్రీకర్, కొత్తపల్లి శ్రీకాంత్, గజ్జెల గణేష్, లక్ష్మణ్,కళ్యాణ్, రాఘవేంద్ర, అరుణ్, ఓంకార్, రామకృష్ణ,రాజు, శ్రీకాంత్ మరియు ఉస్మానియా యూనివర్సిటీ ఎంఎస్ఎఫ్ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏబివిపి బషీర్‌బాగ్ నగర శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



హైద్రాబాద్ ఏప్రిల్ 14 నగరనిజం న్యూస్) రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ సంఘసంస్కర్త, ఆర్థిక వేత్త మరియు న్యాయవాది బీఆర్ అంబేత్కర్ 135 జయంతి సందర్భంగా అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబివిపి) బషీర్బాగ్ నగర శాఖ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. అంటరానితనానికి, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడి, దళితుల, మహిళలు మరియు అనగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఏబివిపి) బషీర్బాగ్ నగర శాఖ కార్యదర్శి సురేందర్, విభాగ్ గర్ల్స్ ప్రముక్ మమత ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్, విభాగ్ ఎస్ఎఫ్ఎస్ కో కన్వీనర్ సుప్రజ్, సాయి, రవితేజ, రాహుల్, మనోజ్, వంశీ, రఘునందన్, శివ, సాయి, ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్**
**అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్య గౌడ్**




ఎల్బీనగర్, ఏప్రిల్ 14 (నగర నిజం): భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ రింగ్ రోడ్డులో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్, అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూరెళ్ల వేములయ్య గౌడ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అపారమని, సామాజిక సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొచబోయిన సురేష్ యాదవ్ తో పాటు కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

# తెలుగు విశ్వవిద్యాలయంలో క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్

**-జర్నలిజం-తెలుగు జట్టు 5 పరుగుల తేడాతో విజయం సాధించి ట్రోఫీ కైవసం.**



కూకట్పల్లి, ఏప్రిల్ 14,(నగర నిజం ప్రతినిధి) :సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న క్రీడా ఉత్సవాల్లో భాగంగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది. ఈ ఫైనల్ పోటీలో జర్నలిజం-తెలుగు, హిస్టరీ జట్లు తలపడ్డాయి. ఆసక్తికరంగా సాగిన ఈ పోటీలో జర్నలిజం-తెలుగు జట్టు 5 పరుగుల తేడాతో విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. మ్యాచ్ మొత్తం ప్రేక్షకులను అలరించగా, అశోక్ అద్భుత ప్రదర్శనతో 4 వికెట్లు సాధించి తన జట్టును విజయతీరాలకు చేర్చాడు. అతని ప్రతిభకు మ్యాచ్ అనంతరం ప్రశంసలు వెల్లువెత్తాయి.

# జమ్మాపూర్‌లో ఘనంగా అంబెద్కర్ జయంతి వేడుకలు

**అంబేద్కర్ ఆశయాలకోసం పనిచేయాలి:వక్తలు**



కొల్లాపూర్ ఏప్రిల్ 14 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పాన్ గల్ మండలంలోని జమ్మాపూర్ గ్రామంలో అంబేద్కర్ యవజన సంఘం అద్వర్యంలో భారతరత్న డా బి ఆర్ అంబెద్కర్ 135 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ అంబెద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్క భారత పౌరునికి సమాన హక్కులు కలిపించారని భారత రాజ్యాంగం అమలులో ఉన్నది కాబట్టి స్వేచ్ఛ సమానత్వం సోదరభావం కొనసాగుతున్నాయని, అలాగే ప్రతి 18 సంవత్సరాలు వచ్చిన పౌరులకు ఓటుహక్కు కలిపించారని, మహిళల హక్కులు, కార్మిక చట్టాలు, భారతంరాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడు సమాన హక్కులు పొందవచ్చని, అలాగే ఇలాంటి జయంతి, వర్ధంతి కార్యక్రమాలలో నీతులు మాట్లాడి సాధారణ రోజులలో మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉండకపోతే నాయకులు అనేవారు నైతికత కోల్పోతారని ప్రతి ఒక్కరితో సోదరభావంతో కలిసి మెలగాలని గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం పాటుపడాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఎర్రం రాములు కార్యనిర్వాహక అధ్యక్షులు ఎర్రం ఈ రాములు, మల్లెపు గోవిందు, టైలర్ రాజు , ఎర్రం శ్రీను , అంబులెన్స్ గోవిందు, ఎర్రం కురుమెందర్, మల్లెపు అంజి, ఎర్రం నాగేంద్రం, ఎర్రం రాంబాబు, ఎర్రం శివయ్య, ఎర్రం రాములు, ఎర్రం సిద్దయ్య, మాజీ వార్డు మెంబెర్ ఎర్రం రాములు, ఎర్రం చంద్రయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉషాన్, సర్పంచి అన్నే మల్లయ్య ,ఉపసర్పంచ్ శివలీల చంద్రశేఖర్, వార్డు సభ్యులు కురుమయ్య, బోయిని శ్రీధర్, బోయిని నాగరాజు, గుజ్జ సుల్తాన్, ఎర్రం లక్ష్మీ, మల్లెపు రాజు, కొంకల వెంకటమ్మ, కొంకల కురుమయ్య, లింగయ్య, మాజీ సర్పంచ్ నాగేంద్రం, గోపాల కృష్ణ, సురేష్ శెట్టి, గుజ్జ బాలు, గోపాల్ నాయుడు తదితరులు హాజరయ్యారు.

# పట్టుకోండి చూద్దాం అంటూ ఔటర్‌పై దూసుకెళ్లారు....పట్టుకొని పీఎస్‌కు తరలించిన పోలీసులు

**ఔటర్ రింగ్ రోడ్డుపై బైకులతో ఆకతాయిల ఆగడాలు**
**వీడియోలు తీసి పట్టుకోండి చూద్దాం అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఆకతాయిలు**
**నిందితులను పట్టుకొని పీఎస్ కు తరలించిన రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు**
**నిందితులు శివరాజ్, తేజేశ్వరరావు ను అదుపులోకి తీసుకున్న ట్రాఫిక్ పోలీసులు**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 14(నగరనిజం ప్రతినిధి):అసలే ఔటర్ రింగ్ రోడ్డు.... 120 కిలోమీటర్ల స్పీడుతో వాయువేగంతో దూసుకెళ్లే వాహనాలు.... ఔటర్ పై బైకులకు, ఆటోలకు ప్రవేశం లేదని పోలీసులు ఆంక్షలు విధించినా వీ డోంట్ కేర్ అంటూ ఇద్దరు ఆకతాయిలు ఇద్దరు అమ్మాయిలను బైకులపై కూర్చోబెట్టుకొని ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా రయ్ రయ్ మంటూ దూసుకెళ్లారు. అంతటితో ఆగకుండా.... ఔటర్ పై వెళ్తున్నాం పట్టుకోండి చూద్దాం అంటూ వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. వీడియోలు కాస్త వైరల్ కావడంతో అలర్ట్ అయ్యారు రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు. ట్రాఫిక్ సిహెచ్ సీఐ రాజు ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన ట్రాఫిక్ పోలీసులు... ఈ కేసును చాలెంజ్ గా తీసుకొని నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులు శివరాజ్, తేజేశ్వరరావు లను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. కలకలం రేపిన ఈ ఘటన రాజేంద్రనగర్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డుపై చోటుచేసుకుంది. రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీహెచ్ రాజు కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... ఏప్రిల్ 11వ తేదీ సాయంత్రం 7 గంటల ప్రాంతంలో రాజేంద్రనగర్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డుపై ఇద్దరు ద్విచక్ర వాహనదారులు తమ బైకులపై ఇద్దరు అమ్మాయిలను కూర్చోబెట్టుకొని నిబంధనలకు విరుద్ధంగా ఔటర్ రింగ్ రోడ్ పైకి దూసుకెళ్లారు. ఔటర్ రింగ్ రోడ్డు టోల్గేట్ సిబ్బంది వద్దు వద్దని వారిస్తున్నా వీ డోంట్ కేర్ అంటూ వాయు వేగంతో దూసుకెళ్లారు.అంతేకాకుండా తామేదో ఘనకార్యం సాధించామన్నట్లుగా రాజేంద్రనగర్ పరిధిలోని హిమాయత్ సాగర్ నుండి గచ్చిబౌలి వైపు ఔటర్ రింగ్ రోడ్డు మీద బైకులపై దూసుకుపోతూ పట్టుకోండి చూద్దాం అంటూ వీడియోలు తీసుకున్నారు. ఆ తర్వాత మొబైల్ ఫోన్లలో తీసుకున్న వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో..... రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయ్యారు. సీఐ సీహెచ్ ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన ట్రాఫిక్ పోలీసుల బృందం.... సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించారు. ఈ మేరకు మంగళవారం నాడు నిందితులు శివరాజ్, తేజేశ్వరరావు లను అదుపులోకి తీసుకున్న ట్రాఫిక్ పోలీసులు.... వారు ప్రయాణించిన బైకులు టీజీ15, 2716, ఏపీ 39, ఎల్ సీ 4510 లను సీజ్ చేసి రాజేంద్రనగర్ ట్రాఫిక్ పీఎస్ కు తరలించారు. నిందితులు ఏప్రిల్ 11వ తేదీన హిమాయత్ సాగర్ సమీపంలోని కొత్వాల్ గూడ ఈకో పార్క్ కు వచ్చి తిరిగి వెళుతూ రాజేంద్రనగర్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఔటర్ రింగ్ రోడ్డు పైకి దూసుకెళ్లి గచ్చిబౌలి వైపు వెళ్లారని సీఐ రాజు వెల్లడించారు. ఈ మేరకు టీజీ 15,2716 బైకు దారుడికి నో ఎంట్రీ కింద 135 రూపాయలు, ప్రమాదకర డ్రైవింగ్ కు 1000 రూపాయలు, డిసాబిడెన్స్ నిబంధనల కింద 500 రూపాయలు కలిపి మొత్తం 1635 రూపాయలు జరిమానా విధించడం జరిగిందని ట్రాఫిక్ సీఐ రాజు వెల్లడించారు. అదేవిధంగా మరో బైకు ఏపీ 39, ఎల్ సీ 4510 ను నడిపిన వాహనదారుడికి కూడా అదే తరహాలో 1635 రూపాయల జరిమానా విధించడం జరిగిందని సీఐ రాజు ప్రకటించారు.



**నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు- ట్రాఫిక్ సీఐ రాజు**

ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి అటు ఔటర్ రింగ్ రోడ్, ఇటు పీవీ ఎక్స్ ప్రెస్ హైవే పై ద్విచక్ర వాహనాలు, ఆటోలో పై ప్రయాణిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజు తీవ్రంగా హెచ్చరించారు.

# లింగారెడ్డిపేటలో షార్ట్ సర్క్యూట్ కలకలం భారీగా ఎలక్ట్రానిక్ పరికరాలు దగ్ధం

**విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే కారణమంటూ గ్రామస్తుల ఆగ్రహం**



మెదక్ బ్యూరో : నగర నిజం : మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని లింగారెడ్డిపేట గ్రామంలో విద్యుత్ షాక్ కారణంగా జరిగిన షార్ట్ సర్క్యూట్‌తో భారీ నష్టం సంభవించింది. గ్రామంలో పలుచోట్ల ఒక్కసారిగా విద్యుత్ వోల్టేజ్ మార్పులు చోటుచేసుకోవడంతో టీవీలు, ఫ్రిజ్‌లు, ఏసీలు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు దగ్ధమయ్యాయి.ఈ ఘటనతో గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరాలో లోపాలు మరియు సరైన సంరక్షణ లేకపోవడమే ఈ ప్రమాదానికి కారణమని ఆరోపించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మీడియాతో మాట్లాడుతూ, విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి నష్టపోయిన వారికి న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అందరివాడు.... డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్

**తాండూర్ లో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు**

**అణగారిన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం అంబేద్కర్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**












నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 14:భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు తాండూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్,పాత తాండూర్ అంబేద్కర్ పార్క్ లో గల అంబేద్కర్ విగ్రహాలకు స్థానిక నాయకులతో కలిసిఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిపూలమాలలు వేసిఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఈ దేశ రాజ్యాంగాన్ని రచించి అందరి నోటా అందరివాడుగా గుర్తింపు పొందిన వ్యక్తి అంబేద్కర్.ప్రపంచ దేశాల్లో ప్రఖ్యాతిగాంచిన గొప్ప గొప్ప యూనివర్సిటీల్లో విద్యను అభ్యసించి విద్యావేత్తగా ఇతర విదేశాల్లో తాను విశాలవంతమైన జీవితం గడుపుతూ, ఎంతో సంపద సంపాదించే అవకాశం ఉన్న ఏ ఒక్క రోజు కూడా అంబేద్కర్ తన జీవితం, సంపద గురించి ఆలోచించలేదు.తాను చదివిన చదువు, తన మేధస్సు, తన ఆలోచనలను అన్నియు కూడా భారతదేశ ఖ్యాతిని పెంచుతూ, భారతీయుల అభ్యున్నతికి ఉపయోగపడాలని అనుకున్నాడు తప్ప, ఏ ఒక్క రోజు కూడా తన ఎదుగుదలను ఆలోచించలేదు.అంబేద్కర్ ఆ రోజు ఆ విధంగా ఆలోచించాడు కాబట్టే ఈ రోజు భారతదేశం అనేది ప్రపంచదేశాల్లో అత్యంత శక్తివంతమైన దేశాల్లో ఒక్కటిగా గుర్తింపు లభించింది.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, అసమానతలు లేని సమాజం కోసం వారు చేసిన పోరాటం మరువలేనిది.అంబేద్కర్ ఆశయాల ఆలోచనల మేరకు మా ప్రభుత్వం పనిచేస్తుంది.విద్యతోనే వికాసం వస్తుంది, వికాసంతోనే ప్రగతి వస్తుంది, ప్రగతితోనే సమానత్వం వస్తుందన్న ఆయన ఆలోచనతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం.విద్యార్థులు జీవితంలో పైకి వచ్చినప్పుడు సమాజంలో అసమానతలు తొలగుతాయి.డ్రగ్స్, మత్తు పదార్థాలకు, వ్యసనాలుకు బానిసలు కాకుండా.. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారు చూపించిన బాటలో ముందుకు సాగండని ఎమ్మెల్యే అన్నారు.బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఆ దిశగా అందరం కలిసి ముందుకు సాగుదామని విజ్ఞప్తి చేస్తూ జై భీమ్.. జై భీమ్...ఈ కార్యక్రమం అనంతరం పార్క్ లో అందరితో కలిసి భోజనం చేసిన మనోహరన్న.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో సర్పంచ్ ఫోరం మండలాధ్యక్షుడిగా రేసు బుచ్చిరెడ్డి ఎన్నిక

**ఘనంగాఅంబేద్కర్ జయంతి వేడుకలు**



వలిగొండ ఏప్రిల్ 14( నగర నిజం) : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో వలిగొండ సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడిగా కంచనపల్లి సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల సమగ్ర అభివృద్ధి, గ్రామాల పురోభివృద్ధి, ప్రజల సంక్షేమం మరియు మంచి పరిపాలన సాధ్యమయ్యే విధంగా సర్పంచుల సమిష్టి కృషిని బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ ఎన్నిక నిర్వహించినట్లు ఫోరం సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా రేసు బుచ్చిరెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిధిలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య భీమానాయక్, నాయకులు బత్తిని సహదేవు, లింగయ్య, కాసుల వెంకన్న, కొండూరు సాయి, చిలుగూరు సత్తిరెడ్డి తదితరులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి 135వ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు అర్పించి, ఆయన ఆశయాలను కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు.

## సంగం గ్రామంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహణ



**బిజెపి జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఘన వేడుకలు -- అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపు**

వలిగొండ ఏప్రిల్ 14:( నగర నిజం)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగం గ్రామంలో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్, మంద నరసింహ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మౌలిక విలువలపై ఆధారపడి సమాజ నిర్మాణం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల కోసం, దేశ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు.అనంతరం గ్రామ ప్రజలు, నాయకులు కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మెడగొని వీరస్వామి, గంగపురం నరేష్, భాస్కర్, రవీందర్, శ్రీను, ఉండాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.సంగం గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఉత్సాహంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించబడినాయి.

## భారత రాజ్యాంగ రక్షణకై పోరాటమే అంబేద్కర్ ఆశయాల కొనసాగింపు -సిపిఎం నాయకులు

**సుంకిశాల, దాసిరెడ్డిగూడెంలో అంబేద్కర్ 135వ ఘనంగా జయంతి వేడుకలు**




వలిగొండ ఏప్రిల్ 14( నగర నిజం)భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, అదే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల నిజమైన కొనసాగింపని సిపిఎం నాయకులు పేర్కొన్నారు.మంగళవారం వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల మరియు దాసిరెడ్డిగూడెం గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సుంకిశాల సర్పంచ్ పైళ్ల సంధ్యారాణి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు మాట్లాడుతూ "అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడం అంటే కేవలం జయంతులు జరుపుకోవడం కాదు... రాజ్యాంగాన్ని కాపాడటానికి పోరాడటమే అసలు నివాళి" అని స్పష్టం చేశారు.అంబేద్కర్ తన జీవితాంతం కుల వివక్ష, అవమానాలు, మహిళలపై అన్యాయం వంటి సామాజిక సమస్యలకు వ్యతిరేకంగా పోరాడారని, మనువాద భావజాలాన్ని నిర్మూలించేందుకు రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు కల్పించారని తెలిపారు.ప్రస్తుతం రాజ్యాంగ విలువలకు భంగం కలిగించే విధానాలు కొనసాగుతున్నాయని, వాటికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు."ఆధిపత్యం, కులతత్వం, మహిళా వివక్ష, అవిద్యలపై పోరాటమే అంబేద్కర్ మార్గం" అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు, గ్రామ శాఖ నాయకులు, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వనపర్తిలోని 135వ ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అంబేద్కర్ ఆశయాలు ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి వేడుకల్లో సూచించారు**




వనపర్తి జిల్లా నగర నిజం ఏప్రిల్ 14(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) వనపర్తి జిల్లాలోని అంబేద్కర్ భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 'అరైవ్ అలైవ్' లో భాగంగా ప్రజలకు రహదారి భద్రత పై అవగాహన కల్పించాలిప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలి, ప్రమాదాలను నివారించాలి డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అమూల్యమైనవని, సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అమూల్యమైనవని, సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలి, ప్రమాదాలను నివారించాలి 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వేగ నియంత్రణ, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం వంటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యానికి చేరుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యమని అన్నారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, డిఎస్పీ వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ మాధవి, వైస్ ఛైర్మన్ మధుసూదన్, మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మహనీయుల ఉత్సవ కమిటీ ఛైర్మన్ గంధం నాగరాజు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు, ప్రజలు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, కౌన్సిలర్స్, తదితరులు పాల్గొన్నారు.

## దేవనూర్ గ్రామంలో ఘనంగా డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 14 ::వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం యాలాల మండలంలోని దేవనూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులుఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅతి పెద్ద ప్రజాస్వామ్య మైన భారత దేశానికి అత్యంత గొప్ప రాజ్యాంగాన్ని అందించినచిరస్మరణీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కొనియాడారు.అయన దేశానికి చేసిన సేవలు అపారమని, సామాజిక సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు.ఆయన ఆలోచన విధానాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నెల్లి మొగులప్ప, కంబరంపు సురేష్, కమ్మరంపు చిరంజీవి, వంక జుట్టు గోపాల్,చెల్లెలి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.**

# రెడ్డిగణాపూర్‌లో కానిస్టేబుల్ కుటుంబీకులకు పరామర్శించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ**



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 14 :వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం లోని యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ నర్సప్ప కుటుంబానికి అండగ ఉంటామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు.బషీరాబాద్ మండలం రెడ్డిగణాపూర్ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ నర్సప్ప ఆదివారం రాత్రి యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ సమీపంలోని బ్రిడ్జి గుంతలో బైకుతో పాటు పడి మృతి చెందిన సంగతి తెలిసిందే.మంగళవారం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రెడ్డిగణాపూర్ గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. నర్సప్ప చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి.. కుటుంబానికి అండగా ఉంటామని హామి ఇచ్చారు.అదేవిధంగా పోలీసు శాఖ పరంగా అందాల్సిన సదుపాయాలు త్వరితగతిన అందేలా కృషి చేస్తానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట తాండూరు మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, నాయకులు అజయ్ ప్రసాద్, గ్రామస్తులు, యువకులు తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

**రెండో విడతలో గ్రామానికి 50 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం**
**10 రోజుల్లో స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించేందుకు కృషి**
**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**
**నందివనపర్తిలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 14 (నగరనిజం) : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సూచించారు. అంబేద్కర్ ఆలోచనలు అనుసరణీయమని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొంగరి యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... సమసమాజ నిర్మాణం కోసం ప్రతిక్షణం తపించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. అందుకే ఆయన అడుగుజాడల్లో అందరూ నడవాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం తన తుది శ్వాస వరకు పోరాటం చేసిన, తెలంగాణ రాష్ట్రం సాకారం కావడానికి మార్గం సుగమం చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ మేధావి అని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రెండో విడతలో గ్రామానికి 50 ఇండ్లు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని తెలిపారు. త్వరలో స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కవి, ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న తన ఆటపాటలతో కళాబృందంతో ప్రజలందరిని ఉర్రుతలుగించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ విజయ్ కుమార్, బీఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి, వీహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య, ఉప సర్పంచ్ శ్రీశైలం, వార్డు సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌బీ నగర్ పరిధిలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్**



ఎల్బీనగర్, ఏప్రిల్ 14 (నగర నిజం): భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎల్‌బీ నగర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో బి.ఎన్. రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ పాల్గొన్నారు. సాహెబ్ నగర్, చంపాపేట్ చౌరస్తా, కటికొని కుంట, ఎల్‌బీ నగర్, హయత్‌నగర్ అంబేద్కర్ కాలనీ, అన్మగల్ బస్తీ, నాగోల్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని డా. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జయంతి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్, డా. అంబేద్కర్ సమాజానికి అందించిన సేవలు అపారమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమానత్వం, న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# ఎల్బీనగర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్**
**అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్య గౌడ్**





ఎల్బీనగర్, ఏప్రిల్ 14: భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ రింగ్ రోడ్డులో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్, అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూరెళ్ల వేములయ్య గౌడ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అపారమని, సామాజిక సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచబోయిన సురేష్ యాదవ్ తో పాటు కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి ఘన నివాళులర్పించిన డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్





ఎల్బీనగర్; ఏప్రిల్, 14 (నగర నిజం) భారత రాజ్యాంగ నిర్మాత,ఫాథర్ ఆఫ్ మోడ్రన్ ఇండియా,ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి ని పురస్కరించుకుని ఆ మహనీయుని సేవలను గుర్తు చేసుకుంటూ ఘన నివాళి అర్పించిన,డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్. పవన్ సాయి హాస్పిటల్స్ అధినేత, ఆయన మాట్లాడుతూ.. మహోన్నత ఆశయాలతో, సమానత్వమే ఊపిరిగా నవ భారత రాజ్యాంగాన్ని నిర్మించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టీవీఎన్ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్ మహారాజ్, మరియు బిసి ఉద్యమ నాయకులు, దళిత బహుజన నాయకులు ,ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా భువనగిరిలో బూర నర్సయ్య గౌడ్ పాదయాత్ర, సేవా కార్యక్రమాలు







ఎల్బీనగర్, ఏప్రిల్ 14 (నగర నిజం): డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలో రోజు పొడవునా వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పాల్గొన్నారు. ఉదయం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించిన ఆయన, అనంతరం నిర్వహించిన పాదయాత్రలో పాల్గొని అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. పట్టణంలో నిర్వహించిన ఈ పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. తరువాత అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్ర అపారమని, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం తరతరాలకు ఆదర్శమని అన్నారు. “ఎడ్యుకేట్, అగ్టేట్,ఆర్గనైజ్” అనే అంబేద్కర్ సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని, సమానత్వ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హయత్‌నగర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు... కళ్లెం నవజీవన్ రెడ్డి ఘన నివాళులు





హయత్ నగర్, ఏప్రిల్ 14 (నగర నిజం): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హయత్‌నగర్ పరిధిలో పలు ప్రాంతాల్లో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో హయత్‌నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ రహదారి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం, అనుమగల్ హయత్‌నగర్, తొర్రూర్ రోడ్ పెద్దమ్మ గుడి సమీపంలోని విగ్రహాలకు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే అంబేద్కర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి దిశానిర్దేశకమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అపారమని, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా సమాన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, ఎస్సీ మోర్చా నాయకులు పారంద మహేష్, సీనియర్ నాయకులు సంఘీ అశోక్, జంజ్య నాయక్, సురేష్ రెడ్డి, బాలు నాయక్, శక్తి సింగ్, ఎర్ర శ్రీనివాస్, బీజేవైఎం నాయకులు ఎర్ర ప్రేమ్, అఖిలేష్, అభిలాష్, ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

# హయత్‌నగర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు...

**"బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగౌని శ్రీధర్ గౌడ్"**




ఎల్బీనగర్, ఏప్రిల్ 14 (నగర నిజం): భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా హయత్‌నగర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో "బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగౌని శ్రీధర్ గౌడ్" పాల్గొన్నారు. హయత్‌నగర్ అంబేద్కర్ విగ్రహం, ఇన్ఫర్మేషన్ కాలనీ, అనమగల్ బస్తీ, అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ జీవిత పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, సమాజంలో సమానత్వం సాధించేందుకు ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. "విద్యను సంపాదించండి, సంఘటితమవండి, పోరాడండి" అనే అంబేద్కర్ సందేశం నేటి యువతకు మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మనోజ్ కుమార్, మరియు పార్టీ కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

# హయత్‌నగర్ డివిజన్‌లో ఘనంగా 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు

**మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు గుడాల మల్లేష్ ఆధ్వర్యంలో**





హయత్ నగర్, ఏప్రిల్ 14 (నగర నిజం): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హయత్‌నగర్ డివిజన్ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించాయి. మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు గుడాల మల్లేష్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డివిజన్‌లోని పెద్దమ్మ గుడి సమీపంలోని కాటేపాక స్కైలాబ్ ప్రాంతం, హయత్‌నగర్ బస్ స్టాండ్, అనమగల్ బస్తీ ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో నాయకులు పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. ప్రతి ప్రాంతంలో ప్రత్యేక పూజలు, నివాళి కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య ఆకర్షణగా అంబేద్కర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని గుడాల మల్లేష్, ఇతర నాయకులు ఆవిష్కరించారు. కాలనీ వాసులతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుడాల మల్లేష్ మాట్లాడుతూ, అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి వేసిన పునాదులు చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, న్యాయం కోసం ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు మల్లీశ్వరి రెడ్డి, శంకర్, రమావతు రాజు, గంగని నాగేష్, కొల్లెను బస్వారెడ్డి, జక్క జంగారెడ్డి, బాలగోని శ్రీనివాస్, వాడిత్య రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్ ఆశయ సాధనకు కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా బొంగు రఘు గౌడ్ ఘన నివాళులు



ఎల్బీనగర్, ఏప్రిల్ 14 (నగర నిజం): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బొంగు రఘు గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ జీవిత లక్ష్యం సమాజంలో సమానత్వం తీసుకురావడమేనని పేర్కొన్నారు. కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూ అందరికీ సమాన హక్కులు కల్పించేందుకు ఆయన నిరంతరం పోరాడారని తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ద్వారా సమాజంలో గౌరవం దక్కుతుందనే గొప్ప సందేశాన్ని అంబేద్కర్ ఇచ్చారని అన్నారు. అంబేద్కర్ ఇచ్చిన "విద్య ద్వారానే మన జీవితాన్ని మార్చుకోవచ్చు" అనే నమ్మకం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందని, పేదలు, వెనుకబడిన వర్గాలకు విద్య అందించేందుకు ఆయన చేసిన కృషి అపారమని చెప్పారు. "విద్యనే మన శక్తి, మన భవిష్యత్తు" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలను పాటించడమే ఆయనకు నిజమైన నివాళులని, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం ఉన్న సమాజ నిర్మాణం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని బొంగు రఘు గౌడ్ సూచించారు.

# ఎల్‌బీ నగర్ పరిధిలో అంబేద్కర్ జయంతి వేడుకలు... కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఘన నివాళులు




ఎల్బీనగర్, ఏప్రిల్ 14 (నగర నిజం): భారతరత్న డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎల్‌బీ నగర్ నియోజకవర్గంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పలు ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎల్‌బీ నగర్ చౌరస్తా, హయత్‌నగర్ మెయిన్ రోడ్, మన్సూరాబాద్ చౌరస్తా, వీరన్న గుట్ట చౌరస్తా, కొత్తపేట డివిజన్‌లోని రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో జరిగిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దళిత నాయకులు, బీజేపీ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహాలకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ సమాన సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన మహనీయుడని పేర్కొన్నారు. దళిత, బహుజన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళులు అర్పించినట్లవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

# బంజారా కాలనీలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఆర్‌పీఐ తెలంగాణ అధ్యక్షుడు ప్రొ. గాలి వినోద్ కుమార్**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొంట బాబు**





ఎల్బీనగర్, ఏప్రిల్ 14 (నగర నిజం): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హయత్‌నగర్ పరిధిలోని బంజారా కాలనీలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పీఐ) ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొంట బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీఐ తెలంగాణ అధ్యక్షుడు ప్రొ. గాలి వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో సమానత్వం, న్యాయం సాధించాలంటే అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం నేటి తరాలకు మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఆజాద్ హుస్సేన్, ఉపాధ్యక్షులు పల్లెర్ల మైసయ్య, అలిగే జీవన్, మహిళా అధ్యక్షురాలు కావేరి, రాష్ట్ర కోశాధికారి మేడం మరియా, కాప్రా అధ్యక్షుడు విజయ్, కార్యదర్శి బోయ శంకర్, స్టేట్ సెల్ అధ్యక్షుడు కైలాష్ నాయక్, మెగావత్ సాయి, వాసు, బాలు, రాము, నాగేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.




# సామాజిక న్యాయానికి అంబేద్కర్ చూపిన మార్గం ఆదర్శనీయం



మెదక్ బ్యూరో నగర నిజం:: తూప్రాన్, ఏప్రిల్ 14.భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం తూప్రాన్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గజ్జెల కృష్ణ, ప్రధాన కార్యదర్శి మన్నె భాను ప్రసాద్ లు ముందుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి వేడుకలు మన్నె భాను ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, సిద్దిపేట డిసిసి అధ్యక్షురాలు అంక్షారెడ్డి, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సిఐ రంగ కృష్ణ, ఎస్ ఐ గంగరాజు, మున్సిపల్ చైర్మన్ బొంది రజినీ రవీందర్ గౌడ్, కౌన్సిలర్ లు రామునిగారి స్వప్న నాగరాజు గౌడ్, కోడిప్యాక అన్నపూర్ణ నారాయణ గుప్త, బొడ్డు జ్యోత్స్న వేణు, కుమ్మరి చెలిమెల రాములు, యావాపూర్ సర్పంచ్ యాంజాల స్వామి, నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి, పురం రవి, యాంజాల విఠల్ రెడ్డి, రామునిగారి శ్రీశైలంగౌడ్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, సీనియర్ జర్నలిస్ట్ శివ శంకర్ గౌడ్, శివ కృష్ణ గౌడ్, చిన్నింగ్ మల్లిఖార్జున్ గౌడ్, జంగంపేట మల్లిఖార్జున్ గౌడ్, కానిస్టేబుల్ రాజు, తూప్రాన్ అంబేద్కర్ సంఘం నాయకులు గజ్జెల కృష్ణ, మన్నె భాను ప్రసాద్, సర్గల నర్సింలు, పర్స నర్సింగ్ రావు, గజ్జెల భిక్షపతి, మన్నె శ్రీనివాస్ రావు, సామల అశోక్, ఏర్పుల లక్ష్మణ్, చిట్టిమిళ్ల అనిల్ కుమార్, ఏర్పుల సాయిప్రసాద్, మొదభోయిన నర్సింగ్ రావు, దాసరి ఆంజనేయులు, మొదబోయిన ఎల్లం లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల దండలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో ఆయన చేసిన అపార సేవలను స్మరించుకున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అందరం కట్టుబడి అమలు చేస్తోందని, సమాన అవకాశాలు కల్పించడంలో కృషి చేస్తోందని పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి చేపడుతున్న సంక్షేమ పథకాలు, విద్యా,ఉపాధి అవకాశాలు అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే కొనసాగుతున్నాయని తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, సిద్దిపేట డిసిసి అధ్యక్షురాలు అంక్షారెడ్డి, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సిఐ రంగ కృష్ణ, ఎస్ ఐ గంగరాజు, మున్సిపల్ చైర్మన్ బొంది రజినీ రవీందర్ గౌడ్, కౌన్సిలర్ లు రామునిగారి స్వప్న నాగరాజు గౌడ్, కోడిప్యాక అన్నపూర్ణ నారాయణ గుప్త, బొడ్డు జ్యోత్స్న వేణు, కుమ్మరి చెలిమెల రాములు, యావాపూర్ సర్పంచ్ యాంజాల స్వామి, నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి, పురం రవి, యాంజాల విఠల్ రెడ్డి, రామునిగారి శ్రీశైలంగౌడ్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, సీనియర్ జర్నలిస్ట్ శివ శంకర్ గౌడ్, శివ కృష్ణ గౌడ్, చిన్నింగ్ మల్లిఖార్జున్ గౌడ్, జంగంపేట మల్లిఖార్జున్ గౌడ్, కానిస్టేబుల్ రాజు, తూప్రాన్ అంబేద్కర్ సంఘం నాయకులు గజ్జెల కృష్ణ, మన్నె భాను ప్రసాద్, సర్గల నర్సింలు, పర్స నర్సింగ్ రావు, గజ్జెల భిక్షపతి, మన్నె శ్రీనివాస్ రావు, సామల అశోక్, ఏర్పుల లక్ష్మణ్, చిట్టిమిళ్ల అనిల్ కుమార్, ఏర్పుల సాయిప్రసాద్, మొదభోయిన నర్సింగ్ రావు, దాసరి ఆంజనేయులు, మొదబోయిన ఎల్లం తో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# బంజారా కాలనీలో అంబేద్కర్ జయంతి వేడుకలు...
## ఎస్. కావేరి ఘన నివాళులు





ఎల్బీనగర్, ఏప్రిల్ 14 (నగర నిజం): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హయత్‌నగర్ బంజారా కాలనీలో ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొంట బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో "ఆర్‌పీఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్. కావేరి" పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంబేద్కర్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను సమాజంలో స్థిరపరచడానికి ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. "అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళులు అర్పించినట్లవుతుంది" అని ఆమె అన్నారు. విద్య, హక్కులు, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పల్లెర్ల మైసయ్య ఉపాధ్యక్షులు అలిగే జీవన్ మహిళ ప్రెసిడెంట్ కావేరి, రాష్ట్ర కోశాధికారి మేడం మరియా, కాప్రా ప్రెసిడెంట్ విజయ కార్యదర్శి బోయ శంకర్ స్టేట్ సెల్ ప్రెసిడెంట్ కైలాష్ నాయక్ మెగావత్ సాయి వాసు బాలు రాము నాగేష్, స్థానిక యువత, మరియు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లిబర్టీ వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలు...
## ఎర్ర శ్రీహరి గౌడ్ ఘన నివాళులు





ఎల్బీనగర్, ఏప్రిల్ 14 (నగర నిజం): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా లిబర్టీ ప్రాంతంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం కల్పించేందుకు చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడం ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత అని ఎర్ర శ్రీహరి గౌడ్ పిలుపునిచ్చారు.

# సామాజిక న్యాయశీ అంబేద్కర్ చూపిన మార్గం
## -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్-





మెదక్ బ్యూరో : నగర నిజం, ఏప్రిల్ 14:-భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా మంగళవారం మెదక్ కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు , అదనపు కలెక్టర్ నగేష్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో ఆయన చేసిన అపార సేవలను స్మరించుకున్నారు.సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, విద్యా,ఉపాధి అవకాశాలు అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే కొనసాగుతున్నాయని తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆదర్శప్రాయుడని, అంబేద్కర్ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్ని ఉన్నత స్థాయిలో ఎదిగారని అందరికీ ఆదర్శప్రాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డిఆర్డిఓ శ్రీనివాసరావు, డీఎఫ్ఓ జోజి,మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక భూపతి రాజ్,ఆర్డీవో రమాదేవి ,టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్,రాజ్ కుమార్, కమిటీ గౌరవ అధ్యక్షులు ఆకుల పెంటయ్యా, ఉత్సవాల కమిటీ చైర్మన్ దుబాషి సంజీవ్, వైస్ చైర్మన్ గరుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్, కడారి నాగరాజు,పాతూరి రాజు,సంజీవ, మురళీ,మైసయ్య, శ్యామిల్, బాలరాజు,అశోక్, యాదగిరి, సురేష్,సంగమేశ్వర్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు



ఎల్బీనగర్, ఏప్రిల్ 14 (నగర నిజం): భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తాలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంతటి శ్రీనివాస్ గౌడ్, కుంచ సాయికిరణ్ గౌడ్, నరేష్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. యువత అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.

# వడగాలుల తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి
## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్, 14 ఏప్రిల్ (నగర నిజం) :వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వేసవి కాలంలో తీవ్ర వడగాలులు నమోదవుతున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వడదెబ్బ కారణంగా ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడకుండా ఉండేందుకు జిల్లా పరిపాలన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో తాగునీటి సరఫరా, చలివేంద్రాల ఏర్పాటు, ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులు, ఓఆర్ఎస్ నిల్వలు సిద్ధంగా ఉంచడం, బహిరంగ ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నట్లు తెలిపారు.

ప్రత్యేకంగా కార్మికులు, వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు వంటి సున్నిత వర్గాల రక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని సూచించారు. పుష్కలంగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు తీసుకోవాలని, తేలికపాటి పత్తి దుస్తులు ధరించాలని సూచించారు.వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా బస్ స్టాండ్లు, మార్కెట్లు, పనిస్థలాల్లో తాగునీరు, నీడ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వడగాలుల ప్రభావాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించి సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**వడగాలుల ప్రణాళిక ముఖ్య**

**ఉద్దేశాలు**

ప్రజలను వడదెబ్బ నుండి రక్షించడం
ముందస్తు చర్యల ద్వారా అనారోగ్యం, మరణాలు తగ్గించడం
అన్ని శాఖలు సమన్వయంతో పని చేయడం

**ఆరోగ్య శాఖ చర్యలు**

డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు శిక్షణ
ఓఆర్ఎస్, అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం
వడదెబ్బ లక్షణాలపై అవగాహన

**ప్రజలకు సౌకర్యాలు**

చల్లటి తాగునీరు, చలివేంద్రాల ఏర్పాటు
షెల్టర్లు, కూలింగ్ సెంటర్లు ఏర్పాటు
పబ్లిక్ ప్రదేశాల్లో నీడ సదుపాయాలు

**కార్మికుల కోసం చర్యలు**

పనిస్థలాల్లో నీడ, నీరు, ఓఆర్ఎస్
వేడి సమయంలో పని గంటల పరిమితి
అవగాహన శిబిరాలు

**రవాణా శాఖ చర్యలు**

బస్ స్టాండ్లలో తాగునీరు, నీడ
డ్రైవర్లు, కండక్టర్లకు రక్షణ చర్యలు
ప్రయాణికులకు సదుపాయాలు

**పాఠశాలలు**

బహిరంగ తరగతులు నిలిపివేత
తాగునీరు, ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు
పని వేళల్లో మార్పులు

**వడదెబ్బ లక్షణాలు**

అధిక జ్వరం
తలనొప్పి, తల తిరగడం
వాంతులు
చెమట తగ్గడం

**చేయవలసినవి**

నీరు ఎక్కువగా తాగడం
చల్లని ప్రదేశాల్లో ఉండడం
పత్తి దుస్తులు ధరించడం

**చేయకూడనివి**

ఎండలో ఎక్కువసేపు ఉండకూడదు
మందపాటి దుస్తులు ధరించకూడదు
నీరు తక్కువగా తాగకూడదు

**వడదెబ్బ వచ్చినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు**

బాధితుడిని వెంటనే చల్లని ప్రదేశానికి తరలించడంచల్లటి నీటితో శరీరం చల్లబరచడంఓఆర్ఎస్ ఇవ్వడంఅవసరమైతే ఆసుపత్రికి తరలించడంఈ చర్యలతో వడగాలుల ప్రభావాన్ని తగ్గించవచ్చని అధికారులు తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు
## భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు




నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 14 :డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్న ఏకైక పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్, గాజుల శాంత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్,తాండూర్ బిజెపి ఫ్లోర్ లీడర్ నాగారం మల్లేశం పట్టణ అధ్యక్షులు, జిల్లా కన్వీనర్ బంటారం భద్రేశ్వర్, కో కన్వీనర్ బొప్పి శ్రీహరి, బండారు శ్రీకాంత్, కౌన్సిలర్ మోత్కుపల్లి చంద్రశేఖర్, అంతారం కిరణ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, బాలప్ప, విశ్వహిందూ పరిషత్ కమిటీ సభ్యులు నారాయణ, బస్వరాజు, టౌన్ కమిటీ సభ్యులు దోమ కృష్ణ, మంతటి రాజు, ప్రభాకర్ గౌడ్, సాయిలు, బాబులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# అతివేగం , నిర్లక్ష్యం తోనే రోడ్డు ప్రమాదాలు

**చిన్న జాగ్రత్తలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలి**

**బైక్ పై ఉన్నవారు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు విధిగా సీటు బెల్ట్ ధరించాలి**

**రాందాస్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ కార్యక్రమం, సెల్ఫీ పాయింట్, ఓపెనింగ్**

**రోడ్ సేఫ్టీ పై అవగాహన పెంచుకోవాలి**

**కలెక్టర్ ప్రతిమా సింగ్ , జిల్లా ఎస్పీడీ.వి శ్రీనివాసరావు.**



మెదక్ బ్యూరో బ్యూరో నగర నిజం :14 ఏప్రిల్ 2026ప్రస్తుత సమాజంలో అతివేగం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ఎందరో విలువైన తమ ప్రాణాలను కోల్పోతున్నారని.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు చేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు.ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా రాందాస్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ పై జిల్లా అధికారులు, ఆటో డ్రైవర్స్, విద్యార్థుల సమక్షంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించిన అనంతరం, సెల్ఫీ పాయింట్, ప్రారంభించారు.ఈ సందర్భంగా రోడ్డు భద్రత సేఫ్టీ కమిటీ చైర్ పర్సన్ గా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజల్లో చైతన్యం పెంచి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అతివేగం నిర్లక్ష్యం తోనే రోడ్డు ప్రమాదాలు జాగ్రత్తలతో ప్రాణాలు కాపాడుకోవచ్చు రోడ్ సేఫ్టీ పై అవగాహన పెంచుకోవాలనిప్రస్తుత సమాజంలో అతివేగం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ఎందరో విలువైన తమ ప్రాణాలను కోల్పోతున్నారని.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీడీవి శ్రీనివాసరావు మాట్లాడుతూమనం తీసుకునే జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉంటామన్నారు.అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో చైతన్యం పెంచి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సర్పంచ్ అధ్యక్షతన గ్రామానికి రోడ్డు కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గ్రామ సభలో రోడ్డు భద్రత నిబంధనలు ప్రజలకు వివరించడం జరిగిందన్నారు.. పంచాయతీరాజ్, ఆర్అండ్బీ, రవాణా శాఖ అధికారులు.. రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలన్నారు. ప్రాణాల కంటే ఏది విలువైంది కాదని చిన్న చిన్న జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. గ్రామాల్లో అత్యవసర వేళ సంప్రదించాల్సిన అంబులెన్స్, పోలీసుల నెంబర్ పై అవగాహన కల్పించాలని సూచించారు.అందరి భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని.. ప్రతి ఒక్కరూ రోడ్డుపైకి వచ్చినప్పుడు బాధ్యతతో మెలగాలని సూచించారు. అనంతరం ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ,రమాదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ , డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి అధికారి డిఆర్డిఓ శ్రీనివాసరావు, నేషనల్ హైవే డి .ఈ ప్రవీణ్ రెడ్డి ఈఏ ఈ.ఈ కరుణ, తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యపురిలో దోమల నివారణకు బీఆర్ఎస్ నేతల ఫాగ్గింగ్





ఎల్బీనగర్, ఏప్రిల్ 14 (నగర నిజం): దోమల సమస్యపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా చైతన్యపురి డివిజన్లో బీఆర్ఎస్ నాయకులు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు, స్థానిక నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి తన సొంత నిధులతో భవాని నగర్ కాలనీ అంతటా ఫాగ్గింగ్ నిర్వహించారు. కాలనీలో పెరుగుతున్న దోమల సమస్యను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ప్రజలు ఆరోగ్య సమస్యలకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవాని నగర్ కాలనీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నాయకులు తులసి కృష్ణ గౌడ్, చిన్న, శ్రీధర్, రాజు, డేవిడ్, సాయి తదితరులు పాల్గొన్నారు. కాలనీ ప్రజలు ఈ చర్యలను అభినందించారు.

# తాండూర్ లో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిట్**



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 14:వికారాబాద్ జిల్లా, తాండూరులో, అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని బస్టాండ్ ఎదురుగా అంబేద్కర్ విగ్రహానికి, పాత తాండూర్ లో అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిట్ మాట్లాడుతూ అంబేద్కర్ గారు ప్రజల కోసం స్వేచ్ఛ న్యాయం, సమానత్వం కోసం, ప్రత్యేక కృషి చేశారు అని అన్నారు. మన దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని రచించి సమర్పించిన వ్యక్తి బిఆర్ అంబేద్కర్ గారు అని అన్నారు. చిన్నప్పటినుండి కుల వివక్షకు గురైనప్పటికీ కూడా చదువును మాత్రం ఆపలేదు,ఏ అవకాశం వచ్చినా దాన్ని అంది పుచ్చుకొని 32 డిగ్రీలు 4 పీహెచ్డీలు పొందారు. విదేశాల్లో చదువుకొని తిరిగి ఈ దేశంలో ఉద్యోగం చేయడానికి వచ్చి తిరిగి అదే కులవివక్షకు గురి అయి, అది కూడా తమ కింద పని చేసే ప్యూన్ తో, వారు బాధపడడం, నిస్సహాయ పరిస్థితుల్లోకి వెళ్లడం జరిగిపోయింది, ఇవన్నీ ఉన్నప్పటికీ కూడా ఈ దేశానికి తిరిగి రావాలంటే అది వారి దేశం పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది. ఇన్ని అవమానాలు కన్నీళ్లు మిగిల్చిన దేశాన్ని వారు అంత గొప్ప హృదయంతో క్షమించ గలిగారనేది మనము వారి నుండి పొందగలిగే స్ఫూర్తి. అన్ని వర్గాల ప్రజలను మహిళలను కార్మికులను ఎస్సీలు బీసీలు మైనార్టీలు ఈ విధంగా అన్ని జాతులు కులాల వారికి సమ న్యాయం కోసం వారు రాజ్యాంగంలో హక్కులు పొందుపరిచారు.కేంద్ర మంత్రిగా కూడా వారు పని చేశారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మెల్లమెల్లగా ఆస్థానంలో మనుస్మృతి తీసుకొని రావడానికి ఈరోజు ప్రయత్నిస్తున్నారు .ఆనాడే మనుస్మృతిని వారు దహనం చేయడం జరిగింది. హిందూమతంలో పుట్టడం తమ ప్రమేయం లేదు కానీ ఈ మతంలో చావ రాదని, వారు బుద్ధిజం వైపు వెళ్లడమంటే కులవివక్ష వారిని ఎంత కలిచి వేసిందనేది అర్థమవుతుంది. కొంతమంది పెట్టుబడిదారుల చేతుల్లో దేశ సంపదంత ఉండి మిగిలిన 80% ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్ని పరిస్థితి ఉంది కావున అందరం కూడా అంబేద్కర్ గారు కలలుగన్న సమాజ నిర్మాణం కోసం పని చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రవీందర్, మునీర్ అహ్మద్, దశరథ్ గౌడ్, సుదర్శన్, రాజశేఖర్, విజయ్, నసీమా వేగం, లక్ష్మి, బాలమ్మ,, మానెమ్మ తదితరులు పాల్గొన్నారు.ం

# ప్రజ్ఞాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి**

**కన్నుల పండుగగా రేణుకా ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్, 14,(నగర నిజం): ప్రజ్ఞాపూర్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్నప్రసాదం అందజేశారు ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని, రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహంతో అందరూ బాగుండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ గౌడ్ సంఘం నాయకులు, గజ్వేల్ కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, మాజీ కౌన్సిలర్ గజ్వేల్ నర్సింలు,కుమార్, బబ్బురి రాందాస్, మహిళలు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# ముత్తన్న గారి నరసింహారెడ్డి వర్ధంతి కార్యక్రమం

మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**మిరుదొడ్డి మండలం, ఏప్రిల్, 14 ,(నగర నిజం): మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముత్తన్న గారి నరసింహారెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా వారి స్వగృహం భూంపల్లి లో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్, ఏఎంసీ చైర్మన్ బొమ్మేరా సంయుక్త, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎల్లన్న గారి వంశీచందర్ రెడ్డి, సర్పంచ్ నీల ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కూతురి సుమలత, మల్లక్ మల్లేశం, పర్స నర్సింలు మాజీ సర్పంచ్లు పెరిక మధు, గుండా శంకర్, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, అబ్బుల బాలా గౌడ్, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, బాల్తే వెంకటేశం, కూతురి కుమారస్వామి, షేర్ పల్లి స్వామి, భూంపల్లి భీం రావు, గోపరి యాదగిరి, రెడ్డి బాల్ నర్సు, మారి దుబ్బరాజు, రాజు, చుక్క పరుశరాములు, తుడుం కాంతారావు, బత్తుల దయాకర్, తిప్పన బోయిన స్వామి, జంగి బాబు, వార్డ్ మెంబర్లు లక్ష్మి, జనగామ పరుశరములు, మాధురి మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.**

# జై భీమ్ నినాదాలతో మార్మోగిన అక్బర్ పేట భూంపల్లి.

## అంబేద్కర్ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేయాలి
## దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి





అక్బర్ పేట భూంపల్లి, ఏప్రిల్ , 14,(నగర నిజం): భారత రాజ్యాంగ శిల్పి, సమానత్వానికి ప్రతీక, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రం జై భీమ్ నినాదాలతో మార్మోగింది. మండల కేంద్రంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ప్రజలు, యువత, నాయకులు భారీగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ "అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు కాదు... సమాజాన్ని మార్చిన మహోన్నత శక్తి. అణగారిన వర్గాల గళంగా నిలిచి, వారికి గౌరవప్రదమైన జీవితం అందించిన మహనీయుడు. ఆయన చూపిన మార్గం --- సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం --- ప్రతి భారతీయుడు అనుసరించాల్సిన దారి" అని ఆయన పేర్కొన్నారు.అలాగే "ప్రస్తుత సమాజంలో అంబేద్కర్ గారి ఆశయాలు మరింత అవసరం. విద్య, ఐక్యత, పోరాటం అనే ఆయన మంత్రాన్ని ఆచరిస్తూ సమాజ అభివృద్ధికి యువత ముందుకు రావాలి" అని చెరుకు శ్రీనివాస్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో పాల్గొన్న నాయకులు, ప్రజలు "జై భీమ్" నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్, ఏఎంసీ చైర్మన్ బొమ్మేరా సంయుక్త, చేగుంట ఏఎంసీ చైర్మన్ వెంగల్ రావు,జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎల్లన్న గారి వంశీచందర్ రెడ్డి, సర్పంచ్ నీల ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కూతురి సుమలత, మల్లక్ మల్లేశం, పర్స నర్సింలు మాజీ సర్పంచ్లు పెరిక మధు, గుండా శంకర్, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, బాల్తే వెంకటేశం, కూతురి కుమారస్వామి, షేర్ పల్లి స్వామి, భూంపల్లి భీం రావు, గోపరి యాదగిరి, రెడ్డి బాల్ నర్సు, మారి దుబ్బరాజు, రాజు, చుక్క పరుశరాములు, తుడుం కాంతారావు, బత్తుల దయాకర్, తిప్పన బోయిన స్వామి, జంగి బాబు, వార్డ్ మెంబర్లు లక్ష్మి, జనగామ పరుశరములు, మాధురి మరియు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు శ్రీలక్ష్మీనరసింహస్వామి, ఎల్లమ్మ గుడి తృతీయ వార్షికోత్సవం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్, 14 ,(నగర నిజం): ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి మరియు ఎల్లమ్మ గుడి ఆలయ నిర్మాత శ్రీరామ్ రాజు ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం ,పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు బిజెపి కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు కొలుపుల హనుమంత్, శ్రీరామ్ కృష్ణ, కదుల్ల ఎల్లేశం, తలారి రాజు, ఎల్లా దగడు మధు, ఎల్లా బాబు, శ్రీరామ్ శ్రీనివాస్ ,స్వామి అడ్వకేట్ భక్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ 35వ జయంతి వేడుకలు

# మౌర్య అంబేద్కర్ సంఘం ప్రజ్ఞాపూర్ వారి ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ ,14,(నగరనిజం): భారత రాజ్యాంగ శిల్పి,సమానత్వానికి ప్రతీక, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మున్సిపల్ ప్రజ్ఞాపూర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన డిసిసి అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి.అనంతరం ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు కాదు సమాజాన్ని మార్చిన మహోన్నత శక్తి అని అన్నారు. ఆయన చూపిన మార్గం సమానత్వం, స్వచ్ఛ, న్యాయం ,భారతీయుడు అనుసరించాల్సిన దారి అని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మౌర్య అంబేద్కర్ సంఘ అధ్యక్షులు పేర్క పరశురాం, పేర్క నాగరాజు, మాజీ కౌన్సిలర్ సమీర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి షరీఫ్, నాయకులు సమీర్ ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు